





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 | సంచిక : 269 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | బుధవారం 4 జూన్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda







## మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చు రూ.31కోట్లే

### మిస్ వరల్డ్ పోటీదారులకు.. 30 తులాల బంగారం ఇచ్చామనేది పచ్చి అబద్ధం

- గత ప్రభుత్వంలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లు ఖర్చు పెట్టిండ్రు
- బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలను నిరూపించాలి
- అందాల పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసింది
- టూరిజం, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్
- మంత్రి జూపల్లి కృష్ణారావు







**హైదరాబాద్ పెన్ పవర్:**మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా నిర్వహించామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. పోటీదారులు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని చెప్పారు. తెలంగాణ ఆతిథ్యానికి అతిథులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు.సొంత పత్రికలు మీడియాలో తప్పుడు కథనాలు ఇచ్చారన్నారు. కంటెస్టెంట్ల కాళ్లు కడిగారని తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు జూపల్లి. ఐఏస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్న ఘనత కేసీఆర్ దేనన్నారు. గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తే కొందరు పలుచన చేయాలని చూశారన్నారు జూపల్లి . మిస్ వరల్డ్ నిర్వహించేందుకు ఎన్నో దేశాలు,రాష్ట్రాలు పోటీపడ్డాయన్నారు. తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు మంచి అవకాశం వచ్చిందన్నారు. టూరిజం ప్రమోషన్ కోసం బీఆర్ఎస్ వందల కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. విదేశాల టూర్ల కోసమే బీఆర్ఎస్ 119కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. చేనేత కళాకారుల ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందన్నారు జూపల్లి.

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన మిస్ వరల్డ్-2025 విజేతగా థాయిలాండ్ సుందరీ 'ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ' నిలిచింది. మే 31 హైదరాబాద్?లోని హెటెక్స్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ ఫినాలేలో విజేతగా నిలిచి 72వ ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకుంది. రన్నర్ గా మిస్ ఇథియోపియా నిలిచింది.

**మిస్ ఇంగ్లాండ్ పై ఏమీ జరగలేదు..ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదు: మంత్రి జూపల్లి**

తనపట్ల మిస్ బిహేవ్ చేశారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను ఖండించారు మంత్రి జూపల్లి. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. మిస్ ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు ఉండేవారు కాదన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు వచ్చిన వాళ్లు చివరిదాకా చాలా హ్యాపీగా ఉన్నారని చెప్పారు. ఏమీ జరగని దానికి ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లను ఇబ్బంది పెడితే..మళ్లీ మళ్లీ తెలంగాణకు రావాలని ఉందని ఎందుకు చెబుతారని ప్రశ్నించారు జూపల్లి. మిస్ వరల్డ్ విన్నర్ గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆథిత్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారు. తన జీవితంలో హైదరాబాద్ ను మరువ..అవకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మిస్ వరల్డ్ పోటీదారులకు లక్ష రూపాయలకు ప్లేట్ మీల్స్ భోజనం పెట్టారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు..వాళ్లకు పెట్టిన భోజనం ప్లేట్ మీల్స్ రూ.8 వేలేనని జూపల్లి వివరణ ఇచ్చారు.

మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా నిర్వహించామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. పోటీదారులు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని చెప్పారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం..

### ఆపేందుకు ఏం చేయాలో అన్ని చేస్తం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్ పెన్ పవర్:**గోదావరి నదిపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం (జూన్ 3) మీడియా ప్రతినిధులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం నిర్మ్తోన్న బనకచర్ల ప్రాజెక్టును మేం వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి అన్నీ ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్?తో మాట్లాడామని.. ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని కోరామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్?పై మా అభ్యంతరాలు ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు, కేంద్ర జలశక్తి మంత్రికి లేఖలు రాశామని చెప్పారు.

బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ఇంకా ఏం ప్రయత్నాలు చేయాలో చేస్తామని స్పష్టం చేశారు. బనకచర్ల ఆపడానికి ఏం చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తామని తేల్చి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోమని తెగేసి చెప్పారు. సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఏపీ నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టుపై సరైన సమయంలో స్పందిస్తామని పేర్కొన్నారు.

### పదేండ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలె..

## కమీషన్ల కోసం మాత్రం కాళేశ్వరం కట్టిండు




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో 20 లక్షలమందికి ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను అందజేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులోని 677 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 526 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలన లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కమీషనర్ల కోసం

వివరాలు 2లో..

### అంబేద్కర్ పేరు చెప్పి ఆర్ఎస్పీ లూటీ..

## యూనిఫామ్స్.. దుప్పట్లనూ వదల్లేదు




- 240 మంది పిల్లల కోడింగ్ రూ. 4 కోట్లా?
- గురుకులాలపై విజిలెన్స్ విచారణ చేయాలె
- బండారం బయటపెట్టిన సామ రామ్మోహన్ రెడ్డి

వివరాలు 2లో..

### అది రాయి దాడి కాదు...

## ఒక వడ్డెర కులస్తుడి జీవితాన్ని జగన్ నాశనం చేశారు



- శవాలపై రాజకీయాలు చేసే వ్యక్తి జగన్: ఏబీవీ
- రాయి దాడి కేసులో సతీశ్‌ను బలిపశువును చేశారని ఆరోపణ
- గజమాల దెబ్బను రాయి దాడిగా చిత్రీకరించి లబ్ధి పొందారన్న ఏబీవీ
- సతీశ్‌ను, అతని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్
- కేసు మూసివేసి, బాధితుడికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**పెన్ పవర్ డెస్క్:**గత ఎన్నికల సమయంలో మాజీ సీఎం జగన్ పై విజయవాడలో జరిగింది రాయి దాడి కానే కాదని, అది కేవలం రాజకీయ లబ్ధి కోసం అల్లిన కట్టుకథ అని మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటనను అడ్డం పెట్టుకుని, అమాయకుడైన వడ్డెర కులానికి చెందిన సతీశ్ అనే యువకుడి జీవితాన్ని, అతని కుటుంబాన్ని జగన్ నాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శవాలపై పేలాలు ఏరుకుంటూ, మనుషుల జీవితాలతో చెలగాటమాడే నైజం జగన్‌దని ఆయన తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ఏబీ వెంకటేశ్వరరావు నేడు విజయవాడలో 'రాయి దాడి' కేసులో నిందితుడిగా చిత్రికరించబడి, 45 రోజుల పాటు

వివరాలు 2లో..

## కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్

- కన్నడ భాషపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సూచన
- మనోభావాలు దెబ్బతీయొద్దు, క్షమాపణ చెప్పాలని హితవు
- కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదలపై నీలినీడలు
- క్షమాపణ చెప్పకుంటే రిలీజ్ కష్టమే.. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ అల్టిమేటం



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు షాక్ ఇచ్చింది. "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై కోర్టు మండిపడింది. భావప్రకటనా స్వేచ్ఛను ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా దుర్వినియోగం

వివరాలు 2లో..

## చైనా పెట్టుబడులే మా ఆర్థిక వ్యవస్థకు కీలకం

### బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్

- చైనాతో కలిసి పని చేస్తామన్న మహమ్మద్ యూనస్
- బంగ్లాదేశ్ లో భారీగా పెట్టుబడులు పెట్టాలని విన్నపం
- చైనా-బంగ్లా వాణిజ్యం, పెట్టుబడుల సదస్సులో యూనస్ కీలక వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:**చైనా నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తే తమ దేశ ఆర్థిక వ్యవస్థలో గొప్ప మార్పు వస్తుందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్

వివరాలు 2లో..

## "నరేందర్... సరెండర్" అని ట్రంప్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు



- ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపణ
- భోపాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రాహుల్ ప్రసంగం

**పెన్ పవర్ డెస్క్:**పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆయన విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే ప్రధాని మోదీకి డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మోదీజీ.. ఏం చేస్తున్నారు అని ట్రంప్ ఫోన్‌లో అడిగారు. 'నరేందర్.. సరెండర్' అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు.

వివరాలు 2లో..

## దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- విజయవాడలో రేషన్ షాపులు తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల
- గత వైసీపీ ప్రభుత్వం అరాచకాలు చేసిందంటూ ఫైర్
- గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన దినం అని వెల్లడి
- ప్రజలందరూ పండుగ చేసుకోవాలని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరబ్ గౌర్ తో కలిసి నేడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై ధ్వజమెత్తారు. వైసీపీ ఐదేళ్లు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు. రేపు (జూన్ 4) దీపావళి, సంక్రాంతి కలిపి పండగ చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ లో ఆ తొందరెందుకు? అంతటి ఆరాటమెందుకు?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తొందరపడుతున్నారా? కూటమి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. జగన్ ఎన్నికలు పూర్తయి ఏడాది గడవక ముందే ఉద్యమాలు, పోరాటాలు అంటూ దిగడం, ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం పట్ల కొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంత త్వరగా ఆందోళనలు చేపట్టి రోడ్డు మీదకు వెళితే జనం నుంచి రెస్పాన్స్ వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇంత తొందరెందుకు? కనీసం రెండేళ్ల పాటు అయినా ప్రభుత్వానికి కనీసం కొంత వెసులుబాటు ఇచ్చి ఉంటే అది అడ్వాంటేజీగా వైసీపీకి మారేదని అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు.

**ఆరు నెలల నుంచే...**

జగన్ నేరుగా రోడ్డు మీదకు రాకపోయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఆరు నెలలు మాత్రం మౌనంగా ఉన్నారు. తర్వాత అనేక పథకాలను అమలు చేయడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు పెట్టుబడి సాయం, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలను అందించారు. అయితే దాని వల్ల ఉపయోగం ఏం కనిపించ లేదని వైసీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల నుంచి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా వెళ్లిపోవడం ఆగడం లేదు. అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు వైసీపీ కోల్పోవాల్సి వచ్చింది.

**రెండేళ్లవుతున్నా కేసీఆర్...**

పొరుగున ఉన్న తెలంగాణలో చూసుకుంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావడం లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంకా పోరాటాలు, ఉద్యమాలంటూ హంగామా చేయడం లేదు. ప్రజలకు ఎవరేంటో తెలుసుకునే కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తన సన్నిహితులతో అన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మినహాయించి ఆయన పెద్దగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత బాగా పెరిగిన తర్వాత బయటకు రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు.

**ఏపీలో జగన్ మాత్రం...**

కానీ తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ లో జగన్ అమలు చేయలేకపోతున్నారు. ఎన్నికలు త్వరగా వస్తాయని తొందరపడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టాలని జగన్ కార్యాచరణ సిద్ధం చేశారు. వెన్నుపోటు దినం సరే.... నీకు వెన్నుపోటు పొడిచి వెళ్లేవారి సంగతిని గురించి పట్టించుకోకుండా, అందుకు గల కారణాలు తెలిసినా మార్పులు చేయకుండా ఉంటే ఏ కార్యక్రమం చేపట్టి ఏం లాభమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ తొందరపడుతూ నేతలను కూడా కంగారు పెడుతున్నట్లే కనిపిస్తుంది. రిజల్ట్ మాత్రం నిల్ అని చెప్పక తప్పదు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ధర్మం కాదు కదా?

తెనాలిలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముగ్గురు యువకులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, వారిపై అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశారని ఆయన మండిపడ్డారు. తెనాలిలో యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడా రు. ఈ ఘటనకు సంబంధించి పలు సంచలన ఆరోపణల ను మీడియా ముందుంచారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారంటూ ధ్వజమెత్తారు.

**జగన్ ఏం చెప్పారంటే...!**

వైఎస్ జగన్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనాలికి చెందిన రాకేష్ (జొమాటో ఉద్యోగి, హైదరాబాద్‌లో పనిచేస్తాడు), మంగళగిరికి చెందిన షేబ్రోల్ జాన్ విక్టర్ (జూనియర్ అడ్వకేట్), కరీముల్లా (మెకానిక్) అనే ముగ్గురు యువకులు ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అణగారిన వర్గాల యువకులని జగన్ పేర్కొన్నారు.

ఏప్రిల్ 24న తెనాలిలోని ఐతానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కానిస్టేబుల్ సివిల్ డ్రెస్సులో ఎవరితోనో గొడవపడుతుండగా, ఈ యువకులు జోక్యం చేసుకుని, "మా ఏరియాకు వచ్చి ఎందుకు గొడవ చేస్తున్నారు?" అని ప్రశ్నించారని జగన్ తెలిపారు. ఇదే వారు చేసిన తప్పయిందని ఆయన అన్నారు. ఆ కానిస్టేబుల్ జాన్ విక్టర్ బైక్ తాళాలు, ఫోన్ లాక్కున్నాడని, వారు వాటిని తిరిగి తీసుకున్న తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారని వివరించారు.అయితే, మరుసటి రోజు ఏప్రిల్ 25న, సదరు కానిస్టేబుల్ మరికొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లి

జాన్ విక్టర్, కరీముల్లాలను కొట్టుకుంటూ తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. ఆ రోజు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఏప్రిల్ 26న ఉదయం, స్టేషన్ సమీపంలోని ఐతానగర్ రోడ్డుపైకి తీసుకెళ్లి మళ్లీ విచక్షణారహితంగా కొట్టారని, వారి పరువు ప్రతిష్టలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్క పోలీస్ స్టేషన్ సీఐ కూడా పాల్గొన్నారని జగన్ ఆరోపించారు. కాళ్లపై లాఠీలతో కొట్టడం వల్ల తీవ్రమైన గాయాలయ్యాయని, బొబ్బలు కట్టిన దృశ్యాలను ఆయన ప్రస్తావించారు. ఏప్రిల్ 27న, అంటే మూడో రోజు, యువకులను మరో రోడ్డు సెంటర్ అయిన లింగారావు సెంటర్‌కు తీసుకెళ్లి పట్టపగలు మళ్లీ రెండోసారి దారుణంగా కొట్టారని జగన్ వివరించారు. మూడు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్న విక్టర్ జేబులో పోలీసులే ఒక కత్తి పెట్టి, ఇద్దరు వీఆర్ఓలను పిలిపించి, అతని వద్ద మారణాయుధం దొరికినట్లు పంచనామా రాసుకున్నారని సంచలన ఆరోపణ చేశారు. "మూడు రోజులు మీ దగ్గరే ఉన్న వ్యక్తి జేబులోకి కత్తి ఎలా వచ్చింది?" అని జగన్ పోలీసులను సూటిగా ప్రశ్నించారు.

**వైద్య పరీక్షలు, కోర్టులో హాజరుపరిచిన తీరుపై ఆగ్రహం**

ఇంత దారుణంగా కొట్టి, తీవ్ర గాయాలపాలైన యువకులను ఏప్రిల్ 28న కోర్టులో హాజరుపరిచే ముందు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారని, అక్కడ ఎలాంటి గాయాలు లేవని డాక్టర్ చేత సర్టిఫికెట్ ఇప్పించుకున్నారని జగన్ ఆరోపించారు. "పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని జడ్జిగారికి చెబితే మళ్లీ ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్లి కరెంట్ షాక్ ఇస్తామని పోలీసులు బెదిరించారు" అని బాధితులు చెప్పినట్లు ఆయన తెలిపారు. "మనం ఏ సమాజంలో ఉన్నాం?" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ సంధించిన ప్రశ్నలు**

ఈ సందర్భంగా జగన్ పోలీసుల తీరుపై పలు కీలక ప్రశ్నలు సంధించారు:

ఏప్రిల్ 24న తమపై హత్యాప్రయత్నం జరిగిందని కానిస్టేబుల్ చెబుతుంటే, మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? పోలీస్ స్టేషన్ కిలోమీటర్ దూరంలోనే ఉంది కదా?

సివిల్ డ్రెస్సులో ఉన్న కానిస్టేబుల్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎందుకు వచ్చాడు? ఈ ముగ్గురు యువకులతో ఎందుకు గొడవపడ్డాడు?ఏప్రిల్ 25న ఉదయం అదుపులోకి తీసుకున్న యువకులను 24 గంటల్లో కోర్టులో ఎందుకు హాజరుపరచలేదు? ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా?ఈ కేసు టూ టౌన్ పోలీసులు చూస్తుంటే, మరో పోలీస్ స్టేషన్ సీఐకి ఈ కేసుతో ఏం సంబంధం? అతను కూడా ఎందుకు కొట్టాడు?

కోర్టుకు తీసుకెళ్లే ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని యువకులు చెప్పినా, డాక్టర్లు ఎందుకు నమోదు చేయలేదు? మెడికో లీగల్ కేసు అవుతుందని భయపడ్డారా లేక ప్రలోభాలకు లొంగిపోయారా?

# పదేండ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలె.. కమీషన్ల కోసం మాత్రం కాళేశ్వరం కట్టిండు

మాత్రం కేసీఆర్?కాళేశ్వరం కట్టించారన్నారు. ' కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని దివాలా తీసింది. లక్ష కోట్ల తో ప్రాజెక్టును నిర్మించి కమిషన్లు దండుకున్నారు. ఆ పైసలతో రాష్ట్రంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది. డబుల్?బెడ్?రూమ్?ఇండ్ల ఇస్తామని పదేండ్లు ప్రజలను మోసం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. అర్హులందరికీ ఇండ్లను అందిస్తాం.

ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు ఊహించని విధంగా పేదల కోసం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుంది.' అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్?వెంకటస్వామి అన్నారు.

# అంబేద్కర్ పేరు చెప్పి ఆర్ఎస్పీ లూటీ.. యూనిఫామ్స్.. దుప్పట్లనూ వదల్లేదు

హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల పనిచేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ పేరు చెప్పి ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలతో తొక్కారని టీపీసీసీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. తన హయాంలో గురుకులాలు వెలిగిపోయాయంటూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

240 మంది పిల్లలకు కోడింగ్ చేసేందుకు రూ. 4 కోట్లు ఖర్చు చేశారని, మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానని రెండింటికి అనుమతి తీసుకున్నారన్నారు. ఈ టెండర్ కూడా పూర్తి చేయలేద ని అన్నారు. ఐఐటీ, జేఈఈ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. లక్ష 20 వేల మందికి కోడింగ్ కి శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. గురుకుల పాఠశాలల్లో అవినీతిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరారు. పిల్లల యూనిఫామ్స్..దుప్పట్లనూ వదల్లేదని ఆరోపించారు

# చైనా పెట్టుబడులే మా ఆర్థిక వ్యవస్థకు కీలకం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. చైనా–బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అంశంగా జరిగిన ఓ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

బంగ్లాదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చైనా వాణిజ్యశాఖ మంత్రి వాంగ్ వెంటావో ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనస్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా తయారీ రంగంలో చైనా కంపెనీలు మంచి పేరు సంపాదించాయని కొనియాడారు. చైనాతో కలిసి పనిచేయడానికి బంగ్లాదేశ్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ దేశంలో చైనా భారీగా పెట్టుబడులు పెడితే, దేశ ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.దేశ ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని యూనస్ తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, చట్టాలను సరళీకరించడం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక బంధం బలపడుతున్న తరుణంలో ఈ సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో భారీగా పెట్టుబడులు పెట్టాలని చైనా కంపెనీలకు సూచించిన ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం మహమ్మద్ యూనస్ ఇటీవల చైనా వెళ్లిన విషయం తెలిసిందే. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా ఆయన సమావేశమయ్యారు. బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం కల్పించేందుకు చైనా నుంచి పెట్టుబడులను మరింతగా పెంచాలని ఆ భేటీలో యూనస్ విజ్ఞప్తి చేశారు. తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టు (టీఆర్‌సీఎంఆర్‌పీ)లో పాలుపంచుకోవడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. చైనా ఇస్తున్న రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించాలని, ఆ దేశ నిధులతో నడుస్తున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును రద్దు చేయాలని, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం

# కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్

- మొదటి పేజీ తరువాయి

చేయవద్దని హెచ్చరించింది. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, అవసరమైతే క్షమాపణ చెప్పాలని కమల్ హాసన్ కు కోర్టు తేల్చి చెప్పింది. "మీరు సామాన్యులు కారు. మీకు వాక్ స్వాతంత్ర్యం ఉంది, కానీ ఇతరుల మనోభావాలను గాయపరిచే హక్కు లేదు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేంతగా ప్రాథమిక హక్కును వినియోగించుకోలేరు. ఇప్పుడు మేం ఈ విషయాన్ని మీకే వదిలేస్తున్నాం.. మీ వ్యాఖ్యలతో ఎవరైనా బాధపడి ఉంటే క్షమాపణ చెప్పండి" అని కోర్టు పేర్కొంది. కమల్ హాసన్ కొత్త సినిమా 'థగ్ లైఫ్' గురువారం విడుదల కానున్న నేపథ్యంలో, "కర్ణాటక నుంచి కోట్ల రూపాయల ఆదాయం రావచ్చు... కానీ కన్నడ ప్రజలు వద్దనుకుంటే ఆ ఆదాయాన్ని వదులుకోవాల్సి ఉంటుంది" అని కోర్టు వ్యాఖ్యానించింది.తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే మద్దతుతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. అయితే, తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్ ఫంక్షన్ లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "నా జీవితం, నా బంధుత్వం తమిళం. మీ భాష (కన్నడ) తమిళం నుంచే పుట్టింది, కాబట్టి మీరు కూడా అందులో భాగమే" అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని,

లేదంటే కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమా విడుదలను అడ్డుకుంటామని కన్నడ సంఘాలు హెచ్చరించాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ కూడా ఇదే ప్రకటన చేయడంతో కమల్ హాసన్ కోర్టుకెక్కారు. కాగా, కమల్ హాసన్ సినిమా 'థగ్ లైఫ్' విడుదలను కర్ణాటకలో అడ్డుకోవద్దని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఇప్పటికే కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) సోమవారం ఈ సినిమా ప్రదర్శనను రాష్ట్రంలో నిషేధించింది. కమల్ క్షమాపణ చెప్పే వరకు సినిమా విడుదలకు అనుమతించేది లేదని కేఎఫ్‌సీసీ అధ్యక్షుడు ఎం.ఎం. నరసింహులు స్పష్టం చేశారు. అయితే, తాను తప్పు చేయలేదని, కాబట్టి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని కమల్ హాసన్ గత శుక్రవారం తేల్చిచెప్పారు. ఈ వివాదంపై కర్ణాటక బీజేపీ చీఫ్ యడ్యూరప్ప కూడా కమల్ హాసన్‌పై మండిపడ్డారు.

# దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- మొదటి పేజీ తరువాయి

"గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన సందర్భాన్ని దీపావళిగా జరుపుకోవాలి. ప్రతి ఇంటి వద్ద రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతిలా ఆనందంగా జరుపుకోవాలి" అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుక జరిపారు. తన పర్యటనలో, తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి నాదెండ్ల స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.డీలర్ల అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఎనీ టైం రేషన్ అదేవిధంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్టు తెలిపారు.

అదేవిధంగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామని అన్నారు... అందులో భాగంగా మూడు రోజుల్లో ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు.

రేషన్ షాప్‌లలో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాం అని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు.ం

## జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు

- మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు" అని రఘురామ వ్యాఖ్యానించారు. పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులకు జగన్ అండదండలు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.

గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. "నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం" అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. జగన్ వైఖరి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆయన చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

## "నరేందర్... సరెండర్" అని ట్రంప్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు

- మొదటి పేజీ తరువాయి

ట్రంప్ ఆదేశాలను మోదీ తు.చ. తప్పకుండా పాటించారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ గతంలో అగ్రరాజ్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నదని గుర్తుచేశారు. "అమెరికా బెదిరింపులను కూడా లెక్కచేయకుండా ఇందిరా గాంధీ హయాంలో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడింది, ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి మహనీయులంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే" అని రాహుల్ గాంధీ అన్నారు.

# ఇక ఖాళీ స్థలాలకు ట్యాక్స్

**హైదరాబాద్, జూన్ 3, పెన్ పవర్:** టర్ హైదరాబాద్ పరిధిలో మీకు ఓపెన్ ప్లాట్ ఉందా..? అయితే మీకో షాకింగ్ న్యూస్. మీరు ఖాళీ స్థలానికి ట్యాక్స్ కట్టాల్సిందే. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులకు పన్ను చెల్లించాలని సూచించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ల శాఖ నుండిచిపొందిన వివరాల ఆధారంగా.. వేకెంట్ ల్యాండ్ టాక్స్ బకాయిల వివరాలను అన్ని జోన్లు, సర్కిళ్లు, డివిజన్లకు అందించింది. ఈ బకాయిలను వసూలు చేయడానికి జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. కింది స్థాయిలోని బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు లక్ష్యం టార్గెట్లను నిర్దేశించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని చెప్పారుఇక జీహెచ్ఎంసీ కమిషనర్ ట్రేడ్ లైసెన్సుల జారీ అధికారాన్ని ఇటీవల సర్కిల్ డిప్యూటీ కమిషనర్లకు బదిలీ చేశారు. గతంలో ఈ అధికారం గ్రేటర్ పరిధిలోని సహాయ వైద్యాధికారులు, పశువైద్యాధికారుల వద్ద ఉండేది. అవకతవకలు, జవాబుదారీతనం లోపం వంటి సమస్యలను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. పన్ను వసూళ్ల బాధ్యత కూడా డిప్యూటీ కమిషనర్లదేనని జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం తాజా ప్రకటనలో స్పష్టం చేసింది.జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో జీహెచ్ఎంసీ రూ. 2,038 కోట్లకు పైగా ఆస్తి పన్నును వసూలు చేసి చరిత్ర సృష్టించింది. ఇది జీహెచ్ఎంసీ చరిత్రలోనే అత్యధిక వసూలు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది రూ. 121 కోట్లకు పైగా ఎక్కువ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ రూ. 3,000 కోట్ల ఆస్తి పన్ను వసూలును లక్ష్యంగా పెట్టుకుంది. పౌరులు తమ ఆస్తి పన్నును జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మీసేవ కేంద్రాలు, లేదా నిర్దేశిత బ్యాంక్ శాఖల ద్వారా చెల్లించవచ్చు. సకాలంలో పన్ను చెల్లించకపోతే నెలకు 2శాతం వడ్డీ వర్తిస్తుందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. పన్ను వడ్డీ భారం తప్పాలంటే బాధ్యతగా ట్యాక్స్ చెల్లించాలని సూచిస్తున్నారు.

# సికింద్రాబాద్ కు సమ్మర్ ట్రైన్స్

**హైదరాబాద్, జూన్ 3, పెన్ పవర్:** వేసవి సెలవుల చివరి దశకు చేరాయి. ఈ నేపథ్యంలో స్వస్థలాలకు వెళ్లిన ప్రజలు తిరిగి నగరాలకు పయనమవుతుండటంతో రైల్వే స్టేషన్లలో రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని.. అనేక ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు ప్రకటించారు. జూన్‌లో 150 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన వివరాల ప్రకారం.. దీనిలో సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ మధ్య మొత్తం 16 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ రైళ్లు రెండు నెలల పాటు నడపబడతాయి.సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07041) ప్రతి గురువారం రాత్రి 10:40 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు శుక్రవారం ఉదయం 10:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 12, జూన్ 19, జూన్ 26వ తేదీల్లో నడుస్తుంది. మళ్లీ జులై నెలలో.. జూలై 3, జులై 10, జులై 17, జులై 24, జులై 30 తేదీలలో సేవలు అందిస్తుంది.కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక రైలు ప్రతి శుక్రవారం ఉదయం 6:55 గంటలకు బయలుదేరి.. శనివారం ఉదయం 07:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 13 నుంచి ప్రతీ శుక్రవారం బయలుదేరుతుంది. ఆగస్టు1న చివరి ట్రిప్ వేయనుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో ఫస్ట్ %ూజ%, సెకండ్ థర్డ్ కోచ్‌లతో పాటు ఇతర తరగతుల బోగీలు కూడా అందుబాటులో ఉంటాయిప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. చాలా వరకు ట్రౌన్లను చర్లపల్లి టెర్మినల్‌కు మార్చారు. అయితే ఈ కాకినాడ టౌన్ ప్రత్యేక రైలును మాత్రం సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుందని అధికారులు తెలిపారు.

**చర్లపల్లి స్టేషన్ నుంచి మరికొన్ని ట్రైన్స్..**

హైదరాబాద్ నగరానికి నాలుగవ అతి పెద్ద రైల్వే టెర్మినల్‌గా చర్లపల్లి అభివృద్ధి చేయబడింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి నుంచి రైళ్లు నడపడం ప్రయాణికులకు, ముఖ్యంగా నగర తూర్పు ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడ నుంచి కూడా ప్రత్యేక ట్రైన్స్ జన్ 6వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం టు చర్లపల్లి మార్గంలో ఎనిమిది రైళ్లు జూన్ 6 (శుక్రవారం) నుండి జూలై 25 వరకు సేవలందిస్తాయి. చర్లపల్లి టు విశాఖపట్నం రైలు తిరుగు ప్రయాణంలో ఎనిమిది రైళ్లు జూన్ 7 నుండి జూలై 26 వరకు అందుబాటులో ఉండనున్నాయి.విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు.. రైల్వే ప్రచారం లేక ఖాళీగానే ప్రయాణంఈ ప్రత్యేక రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కామారెడ్డి సహా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలకు అనుగుణంగా ఈ రైళ్లను ఉపయోగించుకుని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని రైల్వే అధికారులు సూచించారు. టికెట్ బుకింగ్ కోసం రైల్వే వెబ్‌సైట్‌ను లేదా రైల్వే యాప్‌లను ఉపయోగించుకోవచ్చు.

# మరో హైవే విస్తరణకు మోక్షం



**నిజామాబాద్, జూన్ 3, పెన్ పవర్:** తెలంగాణలో మరో హైవే విస్తరణకు మోక్షం లభించింది. నిజామాబాద్-జగ్దల్‌పూర్ జాతీయ రహదారి (%చీఎ%-63) విస్తరణ పనులకు పర్యావరణ, అటవీశాఖ అనుమతులు లభించాయి. దీంతో ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారంపై కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లగా.. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఇది ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మీదుగా మంచిర్యాల వద్దనున్న క్యాతన్‌పల్లి వరకు కొనసాగుతుంది.2016లో కేంద్ర ప్రభుత్వం భారత్‌మాల పరియోజన ప్రాజెక్టు కింద గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా రాయపట్నం గోదావరి వంతెనకు సమాంతరంగా కొత్తపల్లి వద్ద మరో నూతన వారధిని నిర్మించనున్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ జనావాసాలకు దూరంగా.. కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల గుండా సాధ్యమైనంత తక్కువ భూసేకరణతో ఈ విస్తరణ పనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించింది. గత ఏడాది అక్టోబరులో శాటిలైట్ సర్వే నిర్వహించింది. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు రైతులతో సమావేశమై భూసేకరణ ప్రక్రియను ప్రారంభించారు.జిల్లాలో 30 గ్రామాల్లోని 240 మంది రైతుల నుంచి సుమారు 250 హెక్టార్ల భూమిని సేకరించారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ నుంచి వెల్గటూర్ మండలం స్తంభంపల్లి వరకు భూసేకరణ దాదాపు పూర్తయింది. భూములు కోల్పోతున్న రైతులు, భూముల వివరాలతో పాటు తుది అవార్డుల ప్రకటన చేయాల్సి ఉంది. దీంతో ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో నష్ట పరిహారం జమ కానుంది. గత నెలలో ధర్మపురి మండలంలో కొందరు రైతులు తమ వ్యవసాయ బావులు నమోదు కాలేదని కలెక్టరుకు ఫిర్యాదు చేయగా.. రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి వాటిని నమోదు చేశారు.

ఈ రహదారి నిర్మాణం పట్టణాలను తాకకుండా బైపాస్‌లతోనే ముందుకు సాగనుంది. ఆర్మూర్ నుంచి మంచిర్యాల వరకు జగిత్యాల మీదుగా నిర్మించే ఈ రహదారికి కేంద్రం రూ.2,529 కోట్లు కేటాయించింది. మొత్తం 125 కి.మీ పొడవునా గ్రీన్ ఫీల్డ్ రోడ్డును నిర్మించనున్నారు. త్వరలోనే తుది అవార్డును ప్రకటించి.. టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ రహదారి పూర్తయితే నిజామాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది, ఇది ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు.


# ఫ్లెక్సీలపైనే చర్చంతా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎవరు ఔనన్నా కాదన్నా.. ఎవరు ఒప్పకున్నా.. ఒప్పుకోకున్నా.. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం మొత్తం కల్వకుంట్ల కవిత చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కుమార్తెగా కాకుండా.. ఆమె పార్టీకి భిన్నంగా సొంత శైలిలో ముందుకు కదులుతున్న తీరు చుట్టూనే ఇప్పుడు తెలంగాణ రాజకీయం పరిభ్రమిస్తోంది. తలలు పండిన రాజకీయ విశ్లేషకులు సైతం.. కవితకు ఇంతటి ప్రాధాన్యత ఎలా వచ్చిందని విస్మయం చెందుతున్నారంటే అతిశయోక్తి లేదు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ లీకైన క్షణం నుంచీ మీడియా మొత్తం కవిత చుట్టూనే తిరుగుతోందనడంలో ఆశ్చర్యంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సమయంలో కూడా కవితకు అత్యంత ప్రాధాన్యత లభిస్తున్నది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసం ఎదుట వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడు టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయాయి. అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. యోధుడి కుమార్తెకు భయమన్నదే లేదు అన్న క్యాప్షన్ తో ఉన్న ఫ్లెక్సీ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఫ్లెక్సీ చుట్టూ గులాబి జెండాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావనే లేదు. ఇక ఆ ఫ్లెక్సీలలో కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల కమిటీ కండువా ధరించి ఉన్న ఫొటో ఉంది. ఇప్పుడీ ఫ్లెక్సీల చుట్టూనే చర్చ నడుస్తోంది. కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. లంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే ఆమె ఆమె తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఎక్కడా బీఆర్ఎస్ పేరు కానీ, బీఆర్ఎస్ జెండా కానీ లేదు. అయితే కేసీఆర్, జయశంకర్ ఫొటోలు మాత్రం ప్రముఖంగా ఉన్నాయి. ఇప్పుడు ఆమె తాజాగా ప్రారంభించిన జాగృతి కార్యాలయమే ఒక వేళ ఆమె రాజకీయ పార్టీ ప్రారంభిస్తే.. ఆ పార్టీ కార్యాలయంగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో నేడో, రేపో కవిత కొత్త పార్టీ ప్రకటన ఉంటుందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతోంది. అయితే ఇక్కడే ఒక సందేహాన్ని కూడా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కవిత బీఆర్ఎస్ కు దూరంగా వేస్తున్న రాజకీయ అడుగుల వెనుక ఆమె తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఉందా అన్నదే అ సందేహం. మామూలుగా అయితే కవిత తీరు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ కు స్పష్టమైన హెచ్చరికగానే భావించాల్సి ఉంటుంది. ఆమె బాహాటంగానే తన సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో కేసీఆర్ ను దేవుడిగా అభివర్ణించారు. ఇప్పుడు కవిత తన సొంత పార్టీని ప్రకటిస్తే ఏం జరుగుతుంది? తమిళనాడులో డీఎంకే, ఏఐఏడిఎంకేలా బీఆర్ఎస్ రెండుగా నిట్టనిలువుగా చీలిపోతుందా? బీఆర్ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలను కవిత తన వైపునకు తిప్పుకోగలరా? అంటే ఆమెకు అంత సీన్ లేదన్న సమాధానమే అన్ని వర్గాల నుంచీ వస్తోంది. అయితే తమిళనాడులో డీఎంకే అన్నాడీఎంకేలు

ఆ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు అవకాశం, చోటు లేకుండా చేశాయి. ఇప్పుడు కవిత వేరుకుంపటి కూడా అలాంటి వాతావరణం సృష్టించడానికేనా అని పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అదే కారణమై ఉంటే మాత్రం కవిత అడుగుల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. ఎందుకంటే రాజకీయంగా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి దానిని నిర్వహించేంత స్థాయి కవితకు లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే కవిత సొంత పార్టీ యోచన, ప్రయత్నాల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు.

# అమల్లోకి స్లాట్ బుకింగ్ విధానం

**హైదరాబాద్, జూన్ 3, పెన్ పవర్:**



రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం%శొ% స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం అమల్లోకి రానుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.ఈ సరికొత్త విధానంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్లాట్ బుకింగ్ విధానంతో సత్ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేసిన చోట్ల%శొ% ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయిందని%శొ% పారదర్శకంగా మెరుగైన సేవలు అందాయని చెప్పారు. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. గత పద్ధతితో పోల్చితే%శొ%. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని పేర్కొన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ అందుబాటులో ఉంటుంది. ఇందుకోసం 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయి. అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుంది. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ%శొ% ఏఐ చాట్‌బాట్ - మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.త్వరలో డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను తీసుకువస్తామని మంత్రి పొంగులేటి తాజాగా ప్రకటించారు. డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇందులో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయని వివరించారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయి. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో

భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలుచేస్తున్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

# మారుతున్న విద్యావిధానం

**హైదరాబాద్, జూన్ 3, పెన్ పవర్:**పాఠ్యపుస్తకంలో ఉన్నది ఉన్న ట్లుగా బోధించే మూసపద్ధతి బోధనకు ఉపాధ్యాయులు స్వస్తి పలుకనున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇకనుంచి విద్యార్థులకు బోధించనున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బోధనా పద్ధతుల్లో విద్యా శాఖ మార్పులు తీసుకురానుంది. అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధం చేసింది. గతంలో కంటే పూర్తి భిన్నంగా తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించే లా ఇటీవల టీచర్లకు ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు.పుస్తకంలోని పాఠాన్ని ఏదో మొక్కుబడిగా చెప్పేశామని కాకుండా ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతులను అమలుచేయాలని ఆదేశించారు. వీలైతే ఆటాపా టలతో బోధించాలని సూచించారు. పిల్లవాడిని ఆకర్షించేలా, సులువుగా అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. ఆక్టివిటీస్ బేస్‌గా విద్యాబోధన ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవ్వడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుండి పోతుంది.ఇందుకు టీచర్ పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులను ఇన్‌వాల్వ్ చేయాలని అధికారులు సూచించారు. కేవలం బ్లాక్‌బోర్డుపై సుద్దముక్కతో పాఠాలు చెప్పకుండా అవసరమైన చోట బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనా పద్ధతులను అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు, ఎన్‌రోల్‌మెంట్‌పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విడతల వారీగా ఉపాధ్యాయులు, ఎంఈవోలకు శిక్షణ ఇస్తోంది. ఇప్పటికే ఉపాధ్యా యుల శిక్షణ పూర్తి కాగా, ప్రస్తుతం ఎంఈవోల శిక్షణ కొనసాగుతోంది. త్వరలో ప్రతీజిల్లా నుంచి బెస్ట్ ప్రాక్టీసెస్ టీచర్లను ముగ్గు రి చొప్పున ఎంపిక చేసి సదస్సును నిర్వహించనున్నారు.

**ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్..**

ఒకవైపు తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై నమ్మకం సన్నగిల్లడం, మరోవైపు ప్రైవేట్ బడులు ఆకర్షిస్తుండటంతో సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ ప్రతిఏటా పడిపోతోంది. చదువుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చుచేస్తున్నా ఎన్‌రోల్‌మెంట్ పడిపోతుండటంతో ప్రభు త్వ స్కూళ్ల మనుగడ ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో 42,900బడులుంటే అందులో 30,022 (70 శాతం) ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో ఎన్‌రోల్‌మెంట్ కేవలం 27.8లక్షలు (38.11 శాతం విద్యార్థులు) మాత్రమే ఉన్నారు. ఇక ప్రైవేట్ స్కూళ్లు 12,125 (28.26 శాతం) ఉండగా, వీటిలో మాత్రం 44.31లక్షలు (60.75 శాతం) మంది విద్యార్థులున్నారు. గత ఆరేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య క్రమంగా తగ్గుతుంటే..ప్రైవేట్ స్కూళ్ల లో పెరుగుతోంది. దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత పడుతోంది. సమగ్రశిక్ష ప్రాజెక్టు కింద రాష్ట్రాలకు కేంద్రం నిధులిస్తోంది. అయితే వీటిని సకాలంలో వివిధ కార్యక్రమాలకు ఖర్చుచేయాల్సి ఉం టుంది. వాటిని ఖర్చు చేయకుంటే నిధుల్లో కేంద్రం కోత విధిస్తుంది.2025 విద్యాసంవత్సరం నుంచి ప్రత్యే క

కార్యాచరణ తీసుకున్న విద్యాశాఖ అటు ప్రభుత్వ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు, వినూత్న పద్ధతుల్లో బోధించేందుకు ప్రణాళికలు రచించింది. జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొని బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించనున్నారు.ప్రతీ బడిలో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు, ఎంఈవోలు కృషిచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఈ విద్యాసంవత్సరం నుంచి జిల్లాకు 30 చొప్పున ప్రీప్రైమరీ తరగతులు సైతం ప్రారంభించాలని విద్యాశాఖ ఇప్పటికే భావించింది. అయితే వీటికి సంబంధించిన ఉత్వర్వులు జారీ కావాల్సి ఉంది.

# సంచలనాలు బయటపెట్టిన వైసిపి మాజీ ఎమ్మెల్యే!

**హైదరాబాద్ పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. దూకుడు కలిగిన నేతలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. అనవసరంగా దూషించి.. వ్యక్తిగత ప్రతిష్టను మంటగలిపిన నేతలను వెంటాడుతోంది కూటమి. అయితే ఆ పార్టీ సీనియర్ల జోలికి మాత్రం వెళ్లడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ మంత్రులుగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ వంటి నేతలు. వారి విషయంలో కూటమి ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కానీ కీలక పదవులు అంటూ వెలగబెట్టకపోయినా.. తమ నోటి దూకుడుతో లేనిపోని కష్టాలు తెచ్చుకున్న వారు ఉన్నారు. అటువంటి వారిలో వల్లభనేని వంశీ మోహన్, పోసాని కృష్ణ మురళి, బోరుగడ్డ అనిల్ కుమార్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది నేతలు ఉన్నారు. అయితే ఇప్పుడు తాజాగా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అయితే తనలో ఉన్న ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి జరిగింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర దర్యాప్తు ప్రారంభం అయింది. అయితే ఈ కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 127 వ నిందితుడిగా చూపారు పోలీసులు. అయితే ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. అయితే నాడు టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి తప్పు అని విచారణలో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. తనకు ఈ ఘటనతో అసలు సంబంధం లేదని.. కేవలం వారు నిరసన తెలిపేందుకు వెళ్తామని చెప్పారని.. నాటి సంగతులను విచారణ అధికారుల ఎదుట బయటపెట్టినట్లు సమాచారం. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి ట్రాక్ రికార్డ్ చూస్తే మాత్రం ఆయన ఇటువంటి చర్యలకు దూరంగా ఉంటారని తెలుస్తోంది.2014 నుంచి 2019 మధ్య మంగళగిరి నియోజకవర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఉండేవారు ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయత కలిగిన నేతగా కూడా గుర్తింపు పొందారు. అప్పటి టిడిపి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా నిత్యం న్యాయస్థానాలను



ఆశ్రయించేవారు. ఒక విధంగా చెప్పాలంటే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆళ్ల రామకృష్ణారెడ్డికి మంత్రి పదవి ఇస్తారని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే గత ఐదేళ్లలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మిగతా నేతల మాదిరిగా రాజకీయ ప్రత్యర్థులను దూషించలేదు. పురుష పదజాలాలు వాడలేదు. కానీ ఇప్పుడు టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి ఆయన మెడకు చుట్టుకుంటోంది. అది అసలు తనకు సంబంధం లేని విషయమని.. నాడు వద్దని వారించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు ఆళ్ళ రామకృష్ణారెడ్డి2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన షర్మిల నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ అక్కడ కొద్ది రోజులు కూడా ఉండలేకపోయారు. తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత సైలెంట్ అయ్యారు. ఇప్పుడు ఏ నియోజకవర్గ బాధ్యతలను కూడా ఆయనకు అప్పగించలేదు. దీంతో తీవ్ర ఆవేదనతో ఉన్న ఆళ్ళ రామకృష్ణారెడ్డి టిడిపి కార్యాలయం పై దాడికి సంబంధించి తన మనసులో ఉన్న విషయాలను విచారణ అధికారుల ఎదుట బయట పెట్టినట్లు సమాచారం. మరి ఈ కేసులో తదుపరి చర్యలు ఎలా ఉంటాయో చూడాలి.

# రైతులకు నెలనెలా 3 వేలు పెన్షన్ స్కీమ్

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పథకాలు కొన్ని నేరుగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. మరి కొన్ని పథకాలు రైతులకు వృద్ధాప్యంలో అవసరమైన రక్షణగా ఉన్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఒక అద్భుతమైన పథకం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. రైతులందరికీ ప్రతినెలా ఈ పథకం కింద ?3,000 పెన్షన్ వస్తుంది. 60 ఏళ్ల వయసు పైబడిన రైతులందరూ కూడా ప్రతి నెల కేంద్రం అందిస్తున్న ఈ పెన్షన్ అందుకోవచ్చు. రైతులకు వృద్ధాప్యంలో ఇది ఒక ఆర్థిక భరోసాగా అండగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న ఈ ప్రత్యేక పెన్షన్ పథకానికి ఇప్పటివరకు దేశంలో లక్షలాది మంది రైతులు ప్రారంభించారు. అయితే ఈ పథకంలో కొన్ని ముఖ్యమైన అర్హతలు కూడా ఉన్నాయి. కనీసం 18 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. గరిష్టంగా 40 ఏళ్లు. మీరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఎంత త్వరగా చేరినట్లయితే మీరు అంత తక్కువగా చెల్లించాల్సి ఉంటుంది.ఉదాహరణకు చెప్పాలంటే మీరు ఈ పథకంలో 18 ఏళ్ల వయసులో చేరినట్లయితే నెలకు మీరు చాలా తక్కువగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు 40 సంవత్సరాల వయసు ఉన్న సమయంలో ఈ పథకంలో చేరితే మీరు నెలకు రూ.220 చెల్లించాలి. ఒకవేళ మీరు 30 సంవత్సరాల వయసులో ఈ పథకంలో చేరినట్లయితే మీరు కనీసం రూ.110 చెల్లిస్తే చాలు. మీకు 60 ఏళ్ల వయసు వచ్చేవరకు మీరు ప్రతి నెల ఈ మొత్తాన్ని క్రమం తప్పకుండా చెల్లిస్తూ ఉండాలి. మీకు 60 ఏళు ్ళ నిండిన తర్వాత కేంద్ర ప్రభుత్వము ప్రతినెలా మీకు రూ.3000 రూపాయలు పెన్షన్ ఇస్తుంది.అంటే మీ ఖాతాలో ఏడాదికి రూ.36,000 వస్తాయి. ఇది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రమాణికమైన స్కీం కావడంతో మీకు భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ఈ పథకంలో మీరు చేరాలంటే తప్పనిసరిగా ప్రధానమంత్రి కిసాన్ సన్మాన నిధి యోజన లిస్టులో మీ పేరు ఉండాలి. ప్రభుత్వం నుంచి మీరు ఇప్పటికే రైతుగా గుర్తింపు పొందిన వాళ్లు అయి ఉండాలి. ఈ లిస్టులో మీ పేరు లేకపోతే మీరు ఈ పథకంలో చేరడం కుదరదు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రత్యేక పథకం కేవలం చిన్నస్థాయి రైతుల కోసం రూపొందించబడింది.

# తెలంగాణ ప్రతిష్ట పెంచిన అందాల పోటీలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దాదాపు నెల రోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసాయి. రకరకాలఈవెంట్స్ లో భాగంగా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రతిష్టను పెంచాయి. బిగ్ ఫోర్ బ్యూటీ కాంటెస్ట్ లలో ( మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్, మిస్ ఎర్త్ , మిస్ వరల్డ్ )ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ముగిశాయి. నెల రోజులపాటు ప్రపంచ సుందరీమణులంతా తెలంగాణలో సందడి చేశారు. ఈ పోటీలు కేవలం అందగత్తెల ఎంపిక మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందీ అందాల పండుగ. వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన సుందరీమణుల సామాజిక సేవా కోణం ప్రదర్శితమైంది. మిస్ వరల్డ్ పోటీలకు భారత్ మూడోసారి ఆతిథ్యం ఇచ్చింది. 1996లో ఇండియన్ సిలీకాన్ వ్యాలీగా పేరుపొందిన బెంగళూరు ఆతిథ్యం ఇవ్వగా, 2024లో మన దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబయి వేదికైంది. గతేడాదే మన దేశ ఆతిథ్యం రుచి చూసిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ మరోసారి ఇండియాలోనే ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈదఫా అందుకు సిటీ ఆఫ్ పెరల్స్ గా ప్రపంచంలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని వేదికగా ఎంచుకుంది. మే 10, 2025న ప్రారంభమైన ఈ పోటీలు నెల రోజుల పాటు సాగాయి. ఈ అతి పెద్ద అందాల సుందరాంగుల పండుగలో 108 దేశాల అందగత్తెలు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు.మిస్ వరల్డ్ 2025 వేడుకల్లో తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజులపాటు సాగిన అందాల పండుగలో ప్రపంచ సుందరీమణులు తెలంగాణ పర్యాటక స్థలాలు, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. చార్మినార్, రామప్ప దేవాలయం, నాగార్జున సాగర్ లోని బుద్ధ వనం, యాదాద్రి దేవాలయం వంటి ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాలను చూసి వారు అబ్బురపడ్డారు. అంతే కాకుండా నవ తెలంగాణకు నిదర్శనమైన తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, నూతన సచివాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలను, నిర్మాణాలను చూసి అచ్చెరువొందారు. అంతే కాకుండా తెలంగాణ స్థానిక కళలను వీక్షించారు. సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. స్థానిక నృత్యాలను అనుసరిస్తూ వారు చిందులేశారు. దాకేవలం ర్యాంపులపై హొయలొలికిస్తూ నడవటమే కాదు సామాజిక బాధ్యతలో తాము అంటూ నిర్వహించే బ్యూటీ విత్ ఏ పర్పస్ కాంటెస్ట్ ఈ అందాల పోటీల్లో హైలెట్ గా చెప్పవచ్చు. ఇందులో పోటీ పడ్డ అందగత్తెలందరూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. మన దేశం నుంచి పోటీ పడ్డ నందినీ గుప్తా ప్రాజెక్ట్ ఏక్తాను ప్రదర్శించారు. దివ్యాంగుల పట్ల అవగాహన, వారి పట్ల దయ,కరుణను పెంచే ప్రాజెక్టు ఇది. అయితే



ఈ పోటీలో పైప్ లైన్ ఫర్ లైఫ్ లైన్ ప్రాజెక్టును ప్రదర్శించిన ఇండోనేషియా కాంటెస్ట్ మోనికా కెజియా సెంబరింగ్ , బ్యూటి విత్ ఏ పర్పస్ పోటీలో గెలుపొందారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్య సదుపాయలను మెరుగుపర్చే ప్రాజెక్టు ఇది.మిస్ వరల్డ్ 2025లో మరో ప్రధాన ఆకర్షణ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అందాల భామల స్పోర్ట్స్ ఛాలెంజ్ పోటీలు. ఈ ఛాలెంజ్ లో ప్రధానంగా మల్లఖంబ, యోగా, మార్షల్ ఆర్ట్స్, వంటి భారతీయ సంప్రదాయ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. వీటితోపాటు స్కేటింగ్, జిమ్నాస్టిక్, షాట్ పుట్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్ షూటౌట్స్, స్ప్రింట్, జుంబా సెషన్ వంటివి నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్న పిల్లల్లా వీరంతా పాల్గొని కేరింతలు కొట్టారు. ఇందులో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా గోల్డ్ మెడల్ గెల్చుకున్నారుశిల్పకళావేదికగా ప్రపంచ సుందరీమణులంతా వారి కున్న టాలెంట్స్ ను ప్రదర్శించే పోటీలో ఉత్సాహంగా పాల్గొనడం ఈ ఈవెంట్లో మరో ముఖ్య ఆకర్షణ. వీరంతా సంగీత వాయిద్యాలు వాయించడం, పాటలు పాడటం, వారి స్థానిక నృత్య రీతులను ప్రదర్శించడం వంటివి చేసి ఆకట్టుకున్నారు. అంతే కాకుండా కవిత్వం, ఉపన్యాస పోటీలు, ఏక పాత్రాభినయనం వంటి నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. చిన్న నాటికలు వేసి తమ నటనా సామర్థ్యాన్ని బయటపెట్టారు. ఇందులో మిస్ నైజిరీయ్ ఆడా ఓలువ్మి తన పాటలు, డాన్స్ లతో ఉర్రూతలూగించారు. ఇక తెలుగులో బాగా వైరల్ అయిన రాను ముంబయికి నే రాను అనే పాట పాడి, ఆఫ్రికన్- ఇండియన్ స్టైల్ లోఆ పాటకు డ్యాన్స్ చేసి వేసిన స్టెప్పులు సూపర్ డూపర్ గా ఆకట్టుకున్నాయివరల్డ్ -2025 ఫైనల్స్ పోటీల్లో మిస్ వరల్డ్ 2016 విజేత స్టెఫానీ డెల్వాలే, ఇండియన్ టీవీ ప్రజెంటర్ సచిన్ కుంభార్ తమ వాఖ్యానంతో అదరగొట్టారు. బాలీవుడ్ స్టార్స్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ చేసిన డ్యాన్సులు ఆహుతులను అలరించాయి. ఇషాన్ ఖట్టర్ ఆర్. ఆర్. ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు వేసిన స్టెప్పులు అక్కడికి ప్రపంచ సుందరీమణులు లేచి ఆడేలా చేశాయి.మిస్ వరల్డ్ జడ్జి ప్యానెల్ లో మన భారతీయులే ఎక్కువ మంది ఉండటం విశేషంగా చెప్పాలి. ఇందులో సినీ యాక్టర్ సోనూ సూద్, రానా, నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ డా. కరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఛైర్ పర్సన్ జూలియా మెర్లీ, మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, వ్యాపారవేత్త సుధారెడ్డి ఉన్నారు. ఈ వేడుకల్లోనే సోనూ సూద్ ప్రముఖ మానవతా వాదిగా ప్రత్యేక గౌరవాన్ని రానా చేతుల మీదుగా పొందారు.ఈ ఏడాది మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైంది. 1770 వజ్రాలతో 175.49 క్యారెట్ల మొత్తంలో, 18 క్యారెట్ వైట్ గోల్డ్ తో ఈ కిరీటం తయారు చేశారు. దీని విలువ మూడు కోట్లు. ప్రైజ్ మనీ 8.5 కోట్లు గా ప్రకటించారు. ఈ సంవత్సరం మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైనదిగా నిలిచింది.మిస్ వరల్డ్ 72 ఎడిషన్లలో గతంలో ఎన్నడూ లేనిది, తొలిసారి థాయ్‌లాండ్ ఈ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో థాయ్‌లాండ్ అందగత్తె సుచాత చాయాంగ్రి శ్రీ విజేతగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్ గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు. ఇలా ఇథియోపియా నుంచి పోటీ పడిన ఓ సుందరీమణికి ఫస్ట్ రన్నరప్ రావడం 72 ఎడిషన్లలో ఇదే తొలిసారి. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో ఇదీ ఓ హైలెట్ .

## నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:** కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌పై వివాదం ముదురుతోన్న వేళ కమల్ హాసన్ తాజాగా స్పందించారు. కమల్ సారీ చెప్పాల్సిందేనంటూ వస్తోన్న డిమాండ్లు, హైకోర్టు కామెంట్స్ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు లెటర్ రాశారు. తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ రాసుకొచ్చారు.రాజ్ కుమార్ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడుతూ.. కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌ను అక్కడి వారు అపార్థం చేసుకోవడం బాధగా ఉందని కమల్ అన్నారు. తమిళం, కన్నడ ప్రజలు ఒకే ఫ్యామిలీ అని చెప్పడమే తన ఉద్దేశమని.. అంతే తప్ప ఏ భాషను తక్కువ చేయడం కాదంటూ లేఖలో పేర్కొన్నారు.ఒక భాష.. మరో భాషపై ఆధిపత్యం చెలాయించడాన్ని తాను వ్యతిరేకిస్తానని.. అన్నీ భాషలకు సమాన గౌరవం కోసం నిలుస్తానని కమల్ లెటర్‌లో పేర్కొన్నారు. 'తమిళంలాగే కన్నడ భాషకు సాంస్కృతిక నేపథ్యం ఉంది. దాన్ని నేను ఆరాధిస్తాను. కన్నడిగుల ఆదరణ నా కెరీర్ మొత్తం ఉంది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నా. భాష పట్ల నా ప్రేమ నిజమైంది. కన్నడిగులు తమ మాతృభాషను ప్రేమించడాన్ని నేను గౌరవిస్తున్నా. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం ఇలా అన్నీ భాషలతోనూ నాకు ఎప్పటి నుంచే అనుబంధం ఉంది.నాకు సినిమా భాష తెలుసు. అది యూనివర్సల్ లాంగ్వేజ్. దానికి ప్రేమ, అనుబంధం మాత్రమే తెలుసు. అలా మన మధ్య ఉన్న బంధం గురించే మాట్లాడాను. ఈ ప్రేమ, బంధం గురించి నాకు నా సీనియర్లు చెప్పారు. ఆ ప్రేమ, అభిమానంతోనే శివరాజ్ కుమార్ (శివన్న) ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు హాజరయ్యారు. ఈ పరిణామాలతో ఆయన ఇబ్బందిపడడం విచారకరం. ఏది ఏమైనా మా మధ్య బంధం ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. సినిమా.. ప్రజల మధ్య వారధిలాంటిది. అశాంతి, శత్రుత్వాన్ని నేను ఎప్పుడూ కోరుకోను.' అంటూ పేర్కొన్నారు.'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ వేడుకలో కమల్.. 'కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది' అంటూ కామెంట్స్ చేశారు. దీనిపై అధికార, విపక్ష సభ్యులతో పాటు కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ సారీ చెప్పాలని.. లేకుంటే 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ అడ్డుకుంటామంటూ వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు.. కమల్ సైతం ఈ విషయంపై వెనక్కి తగ్గలేదు. 'థగ్ లైఫ్' మూవీని బ్యాన్ చేయాలంటూ కేఎఫ్‌సీసీ తాజాగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేయగా విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరేమైనా భాషావేత్తనా?, చరిత్రకారుడా?.. ఒక్క 'సారీ' చెబితే ఇంత దూరం రాదు కదా? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా కమల్ కేఎఫ్‌సీసీకి లేఖ రాశారు. ఎక్కడా సారీ చెప్పకపోయినా.. తన కామెంట్స్‌పై వివరణ ఇచ్చారు.

## ఏడీబీ రోడ్డుపై ప్రమాదం దురదృష్టకరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజమండ్రి - కాకినాడ ఏడీబీ రోడ్డుపై వడిశలేరు వద్ద చోటు చేసుకున్న ప్రమాదం లో అయిదుగురు దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నాను. ఈ ప్రమాదం దురదృష్టకరమైనదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఏడీబీ రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే సంబంధిత శాఖలకు, జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశామని అయన అన్నారు.

## షూటింగ్ పూర్తి చేసుకున్న టిఎస్సార్ మూవీ మేకర్స్ 'ప్రొడక్షన్ నెంబర్ 3'!

**హైదరాబాద్ పెన్ పవర్:** టిఎస్సార్ మూవీ మేకర్స్ సమర్పణలో ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందిన కొత్త చిత్రం షూటింగ్ విజయవంతంగా ముగిసింది. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణ సారథ్యంలో, ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకోనుంది. నటుడు హరికృష్ణ హీరోగా, భవ్యశ్రీ హీరోయిన్గా నటించిన ఈ సినిమా ప్రేమ, త్యాగం, కుటుంబ విలువలను ఆవిష్కరిస్తూ భావోద్వేగాలతో నిండిన కథాంశంతో రూపొందింది

సినిమాటోగ్రఫీ బాధ్యతలను ప్రభాకర్ రెడ్డి నిర్వహించగా, గౌతమ్ రవిరామ్ సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. విజయ్ కందుకూరి రచించిన సంభాషణలు కథను మరింత బలపరిచాయి. ప్రేమ, త్యాగం, కుటుంబ బంధాలను ఆలంబనగా చేసుకున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక భావోద్వేగ అనుభవాన్ని అందించనుంది.

షూటింగ్ పూర్తయిన సందర్భంగా నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మా బృందం అంకితభావంతో పనిచేసింది. ఈ సినిమా అందరి హృదయాలను తాకుతుందని ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు ఆదినారాయణ మాట్లాడుతూ, "ప్రేక్షకులకు ఒక అర్థవంతమైన కథను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. త్వరలో విడుదల తేదీని, ఆసక్తికరమైన టైటిల్ తో ప్రకటించనున్న చిత్ర బృందం, ప్రేక్షకుల నుంచి గొప్ప ఆదరణ ఆశిస్తోంది.

## ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆకివీడులో ఒకటో తరగతి చదువుతున్న 8 సంవత్సరాల బాలికను సమీపాన నివసిస్తున్న మాంసం వ్యాపారి షేక్ మీరా అనే వ్యక్తి అత్యాచారం చేశాడు. బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ ఉండడంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా విషయం బయటపడింది. బాలిక తల్లిదండ్రులు తిరపతి నుంచి ఇక్కడికి వచ్చి బడ్డీ కొట్టు నడుపుకుంటున్నారు. ఆకివీడు సంత మార్కెట్ ప్రాంతంలోని పడాల వారి వీధిలో నివసిస్తున్నారు. బాలికను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. పోలీసులు నిందితుడి ని అదుపులోకి తీసుకున్నారు. బాలికకు ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్నారు. బంధువులు. ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆకివీడు ఎస్ఐ హనుమంత నాగరాజు సంఘటన స్థలానికి చేరి వివరాలు సేకరించారు.

## విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులపై కేసులు నమోదు


**హైదరాబాద్ పెన్ పవర్:** విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులపై సుల్తాన్ బజార్ పోలీసులు కేసులు నమోదు చేసారు. ఆపరేషన్ గోమాత పేరుతో రోడ్డుపై గుంపులు గుంపులుగా విహెచ్పి ప్రతినిధులు చేరుకున్నారు. డీజీపీకి మెమొరండం అంటూ ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో రోడ్లపై పార్క్ చేసిన వాహనాలను నెట్టేసారు. రోడ్డుపైకి రాకుండా భారీ గేట్లను ఏర్పాటు చేస్తే వాటిని కుడా నెట్టేసారు. డ్యూటీలో ఉన్న పోలీస్ అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారని సుల్తాన్ బజార్ పోలీసులకు ఎస్ఐ మధుసూదన్ ఫిర్యాదు చేసారు. రోడ్డుపై వెళ్లే ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన విహెచ్పి ప్రతినిధులు శశిధర్, దీపక్ యాదవ్, సుభాష్, బాలకృష్ణ, జగదీశ్వర్, శ్రీనివాసరాజు, అజయ్ రాజ్, అభిషేక్, విజయరామ్, శ్రీధర్, రమేష్ లపై కేసులు నమోదు అయ్యాయి.

# వివేకానందనగర్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ కూకట్‌పల్లిలోని వివేకానందనగర్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు అయింది. ఏపీ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రెండు కోట్ల రూపాయల విలువైన 840గ్రాముల కొకైన్, ఎపిడ్రిన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐదు మొబైల్స్, 50 వేల నగదు సీజ్ చేశారు. ఇక.. నిందితుల్లో ఒకరు తిరుపతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఉన్నట్లు గుర్తించారు. తిరుపతి కానిస్టేబుల్ గుణశేఖర్ తోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ డ్రగ్స్ గ్యాంగ్ అరెస్ట్‌పై కీలక విషయాలు వెల్లడించారు మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి. తిరుపతిలో ప్రారంభమైన డ్రగ్స్ ముఠా దందా.. బాపట్ల.. గుంటూరు నుంచి హైదరాబాద్ మీదుగా కొనసాగుతున్నట్లు తెలిపారు.అరెస్టయిన వారంతా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారేనని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మహిళను కూడా అరెస్టు చేశారు. తిరుపతికి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్(40), తిరుపతి రూరల్ ప్రాంతానికి చెందిన నిరుద్యోగి ఉన్నం సురేంద్ర(31), బాపట్ల జిల్లా కర్ల పాలెం మండలానికి చెందిన కాంట్రాక్టర్ దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి (38), అద్దంకి మండలానికి చెందిన ఫాస్ట్ ఫియాడ్ నిర్వాహకురాలు చెగుడు మెర్సీ మార్గరేట్(34), షేక్ మస్తాన్వలీ(40), దేవరాజు యేసుబాబు(29) కలిసి డ్రగ్స్ దందా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.డ్రగ్స్ కేసులో పోలీసు ఉద్యోగంలో ఉన్న వ్యక్తి పట్టుబడటం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

## 4 వేలు దాటిన కరోనా కేసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**



దేశంలో కరోనా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో పాటు మరణాలు కూడా నమోదవుతున్నాయి. మంగళవారం నాటికి దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్-19 కేసుల సంఖ్య 4 వేల మార్కును దాటింది. గడిచిన 24 గంటల్లో ఐదుగురు ఈ మహమ్మారికి బలయ్యారు.కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశంలో మొత్తం 4,026 యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నాయి. దేశంలో నమోదవుతున్న కేసుల్లో కేరళ అగ్రస్థానంలో కొనసాగుతోంది. మంగళవారం ఒక్కరోజే కేరళలో 171 కొత్త కేసులు వెలుగుచూడగా, రాష్ట్రంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,416కి చేరింది.దేశ రాజధాని ఢిల్లీలోనూ కొవిడ్ కేసుల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. కొత్తగా 124 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో, ఢిల్లీలో యాక్టివ్ కేసుల సంఖ్య 393కు పెరిగింది. మహారాష్ట్రలో తాజాగా 69 కొత్త కేసులు నమోదవగా, అక్కడ యాక్టివ్ కేసుల సంఖ్య 494కు చేరింది. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా 11 కేసులు నమోదు కాగా, ఆ రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 372గా ఉంది.

ఐసీఎంఆర్ వివరణ

దేశంలో, ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో కొవిడ్ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్ సబ్ వేరియంట్లే కారణమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బహల్ సోమవారం ధృవీకరించారు. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఈ సబ్ వేరియంట్లు తీవ్రమైనవిగా వర్గీకరించబడలేదని ఆయన స్పష్టం చేశారు."మేము పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాము. ప్రస్తుతానికి, ప్రజలు పరిస్థితిని గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలి కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని రాజీవ్ బహల్ తెలిపారు. నిపుణుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, కొవిడ్ వ్యాప్తిని అరికట్టడంలో ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లక్ష దాటిన బంగారం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1,00,110 కి చేరింది. ఇది బంగారం ధరల చరిత్రలోనే అత్యధికమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,015 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి పసిడి ధర కొత్త శిఖరాలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరగడం, డాలర్‌తో రూపాయి మారకం విలువలో చోటుచేసుకుంటున్న హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, సరఫరా-డిమాండ్ మధ్య ఉన్న వ్యత్యాసం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితులు వంటి అంశాలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కారణంగా బంగారం కొనుగోళ్లు పెరిగాయి. అంతేకాకుండా, చాలామంది బంగారాన్ని దీర్ఘకాలిక సురక్షితమైన పెట్టుబడిగా భావించడం కూడా అధిక కొనుగోళ్లకు కారణమైంది.

## జగన్ పై రఘురామరాజు ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ తీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను జగన్ పరామర్శించడం దిగజారుడు ఓట్ల రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు" అని రఘురామ వ్యాఖ్యానించారు. పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులకు జగన్ అండదండలు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. "నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం" అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. జగన్ వైఖరి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆయన చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

## అభిజీత్ ముహూర్తంలో రామ దర్బార్ పవిత్రీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆలయంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. 2024 జనవరి 22న గర్భ గుడిలో బాల రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇప్పుడు రెండవ ప్రాణ ప్రతిష్ఠ వేడుక ఈ రోజు నుంచి ప్రారంభమైంది, ఇది జూన్ 5న రామ్ దర్బార్ లోని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠతో పూర్తవుతుంది. గంగా దసరా కూడా జూన్ 5న జరుపుకోనున్నారు. అయితే రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ ఆలయంలో జరుగుతుంది. ఈ సమయంలో భక్తులు రామ దర్బార్ ను దర్శనం చేసుకోలేరు.రామ దర్బార్ ను చూసేందుకు ప్రణాళిక వేసుకుంటున్న భక్తులు ఈ నెల 5న భక్తులు అయోధ్యకు రావద్దని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా రామ దర్బార్ ప్రతిష్ట సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఈ కార్యక్రమం కోసం ఎవరినీ ఆహ్వానించలేదని చెప్పారు. ఆయన సోషల్ మీడియా ద్వారా భక్తులను కోరారు.అయితే.. భక్తులు యధావిధిగా బాల రామయ్యను దర్శనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాని ప్రత్యేక ప్రణాళికతో మాత్రం భక్తులు అయోధ్యకు రావద్దని అభ్యర్థించారు. రామమందిరం మొదటి అంతస్తులో రామ దర్బార్‌తో పాటు.. ఆలయ ప్రాంగణంలో మిగిలిన 6 దేవాలయాలను కూడా ప్రతిష్టించనున్నారు. ఇవి గణేశుడు, శివుడు, భగవతి, హనుమంతుడు, సూర్యుడు, అన్నపూర్ణ దేవి సహా శ్రీ విష్ణువు అవతారంలోని మిగిలిన విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. వీటికి సంబంధించిన ఆచారాలు ఈరోజు (జూన్ 3వ తేదీ మంగళవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.జూన్ 5న ఉదయం 6:30 గంటలకు రామ దర్బార్ ప్రతిష్ట కార్యక్రమానికి కర్మ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ ఉదయం 11:30 గంటలకు అభిజిత్ ముహూర్తంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం జరిగే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు రామ దర్బార్ కు సంబంధించిన కార్యక్రమాలు జరగనున్నవి. సోమవారం ఉదయం జూన్ 2వ సరయు ఒడ్డున మాతృ శక్తి ద్వారా భక్తితో గొప్ప కలశ యాత్ర జరిగింది. ఈసారి ప్రాణ ప్రతిష్ఠ ముహూర్తాన్ని అయోధ్య పండితులు నిర్ణయించారు.=

# చంద్రబాబును రోడ్డుమీద కొట్టాచ్చా



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో రెడ్?బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ఏపీ సీఎం చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. నడిరోడ్డుపై యువకులను కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని సూటిగా ప్రశ్నించారు. మాజీ మంత్రులు, కార్యకర్తలపై రెడ్ బుక్ పాలనతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. 24 కేసులున్నాయని చంద్రబాబును సైతం నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి కొట్టటం సబబేనా అని అన్నారు. తెనాలిలో ఇటీవల నడిరోడ్డు మీద పోలీసులు కొట్టడంతో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబాన్ని వైఎస్ జగన్ మంగళవారం నాడు పరామర్శించారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. రాకేష్, జాన్ విక్టర్, కరీముల్లా అనే ముగ్గురు దళితులు, మైనారిటీ వర్గాలకు చెందినవారు. రాకేష్ అనే యువకుడు తెనాలిలో ఉండడు. హైదరాబాద్ లో జొమాటోలో పనిచేస్తుండేవాడు. పాత కేసుకు సంబంధించి వాయిదా కోసం తెనాలికి రావడంతో చూసేందుకు వాళ్ల ఫ్రెండ్స్ మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. అతడికి బార్ కౌన్సిల్లో సభ్యత్వం ఉంది. మరోవైపు కానిస్టేబుల్ యూనిఫామ్?లో లేడు. అతడు కానిస్టేబుల్ అన్న విషయం వీరికి తెలియదు. గొడవపడుతున్న కానిస్టేబుల్?ను యువకులు నిలదీసి, ప్రశ్నించారు. కానిస్టేబుల్‌ను ప్రశ్నించడమే వీరు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న యువకులు పోలీసులను క్వశ్చన్ చేశారు. మరుసటి రోజున పోలీసులు మంగళగిరికి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. అంతటితో ఆగకుండా తెనాలి పీఎస్?లో కూడా వారిని కొట్టారు.ఏప్రిల్ 26న తెనాలిలోని ఐతానగర్?లో రోడ్డుమీద పడేసి ముగ్గురిని పోలీసులు చితకబాదారు. కొట్టొద్దని వేడుకుంటున్నా వదలకుండా పోలీసులు వారిని కొట్టారు. యువకుల కుటుంబాల పరువు ప్రతిష్ఠలతో ఆడుకున్నారు. అందులో ఒక యువకుడికి ఆపరేషన్ చేసి కాలులో రాడ్డు వేశారు. కానీ రాడ్డు వేసిన ఆ కాలుపైనే పోలీసులు పాశవికంగా దాడిచేశారు. దాచేపల్లిలో హరికృష్ణపై సైతం తప్పుడు కేసు పెట్టారు పోలీసులు. ఈ విధంగా యువకులను నడిరోడ్డుపై కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు. తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఇందులో ఇన్వాల్వ్ అయి చట్టాన్ని ఉల్లంఘించారుతప్పును ఒప్పుగా చేసేందుకు ప్రయత్నం చేస్తూ పోలీసులే తీర్పులు ఇచ్చేస్తున్నారు. పరువు ప్రతిష్టలు తీసే హక్కు పోలీసులకు లేనే లేదు. పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారు. పోలీస్ వ్యవస్థను చంద్రబాబు దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను ఎక్కడికక్కడ అణగదొక్కుతున్నారు. రెడ్?బుక్? రాజ్యాంగం అమలుతో అమాయకులను వేధించి హింసిస్తున్నారు. రాష్ట్రంలోని పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యమని ప్రజలకు అర్థమైంది. నడిరోడ్డుపై పోలీసుల దాడిలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. స్థానికంగా లేని యువకులు, వేరే ప్రాంతాల్లో పనిచేసుకుంటున్న యువకులను సైతం కూటమి ప్రభుత్వం, పోలీసులు విడిచిపెట్టడం లేదని' వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు.

వైసీపీ అధినేత జగన్ తెనాలిలో పోలీసులు కొట్టారని పరామర్శించిన ముగ్గురు యువకుల నేర చరిత్ర వైరల్ గా మారింది. వారిపై చాలాకాలంగా కేసులుఉన్నాయి. వైసీపీ హయాంలోనూ గంజాయి కేసులు నమోదయ్యాయి. ఓ కానిస్టేబుల్‌పై హత్యాయత్నానికి సంబంధించిన ఘటనతోనే ఈ వ్యవహారం అంతా వైరల్అయింది.ఆ ముగ్గురు నిందితుల పేర్లు వేము నవీన్ అలియాస్ కిల్లర్, చెబ్రోలు జాన్ విక్టర్, దొమ రాకేష్‌లు. కన్నా చిరంజీవి (%ూజ% 6068) అనే కానిస్టేబు ఓ కౌన్సిలింగ్ కార్యక్రమంలో గంజాయి అలవాటు ఉన్న నిందితులను స్టేషన్‌కు తీసుకువచ్రాచారు. నిందితులు చిరంజీవిపై ద్వేష భావంతో కుట్ర పన్ని 2025 ఏప్రిల్ 24న రాత్రి 9.30 గంటల సమయంలో తెనాలి ఐతానగర్గ లో ఆయనపై దాడి చేశారు. ఈ ఘటనపై %జతీ.చీశీ.42/2025 ఖ/о 126(2), 109(1), 121(1) తీ/ష 3(5) దీచీ% ప్రకారం కేసు నమోదు అయింది.

# భూ భారతి చట్టంతో అన్నదాతలకు న్యాయం

**హైదరాబాద్ పెన్ పవర్:**




దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతిఅని, రైతుల భూములు సర్వే చేయించి సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యమన్నారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసిందని, రైతును ఆగం చేసిందన్నారు. మధిర నియోజకవర్గం ములుగుమాడు గ్రామంలో భూభారతి సర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'టిఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టారు. తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చింది. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు ప్రయోజనం చేకూరేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నాం. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం. భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది.. కానీ వాటిపై ఎలాంటి విచారణ చేయలేదు. తిరిగి ఆ అసైన్డ్ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి, అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతామని హామీ ఇస్తున్నాం. భూమిలేని పేదలకు సాగుభూమి, ఇళ్ల స్థలాలు ఇచ్చే ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నాం. ఆబాది భూమిని సర్వే చేసే అవకాశం కొత్త చట్టం ద్వారా కల్పించాం. ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. ఎవరు భూములు అమ్మారు. భూ రికార్డుల్లో జరిగిన మార్పులను గ్రామ సభ ద్వారా వివరించడానికి భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుంది.భూభారతి చట్టం రైతులు, రాష్ట్ర ప్రజలు సాధించిన విజయం. రైతులు భూమికి ఉన్న న్యాయబద్ధమైన హక్కులను కొలిచి వారికి తిరిగి అప్పగిస్తాం. పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేపడుతున్నాం అని చెబితే ములుగుమాడు ఊరంతా ఈ రెవెన్యూ సదస్సుకు కదిలి వచ్చింది. ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయనుందని చెప్పడానికి ఇది నిదర్శనం. భూభారతి చట్టం మన అందరిదీ. మీరు అవగాహన చేసుకోవాలి, మరో పది మందికి వివరించాలి' అని భట్టి విక్రమార్క సూచించారు.మనుషులకు ఆధార్ కార్డులు ఉన్నట్లే భూములకు సైతం భూధార్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గులాబీ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేసి భూములు లాక్కుందని, ప్రజా ప్రభుత్వంలో బాధితులకు తిరిగి న్యాయం చేస్తామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులుగా నియమిస్తామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. ధరణి చట్టం వల్ల రైతులకు సమస్యలు వచ్చాయని, భూ భారతి చట్టంతో అన్నదాతల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.

# కాపు ఉద్యమకారులపై కేసులు కొట్టేస్తూ ఇచ్చిన తీర్పు పై అప్పీల్

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కాపు నేతలపై వైసీపీ ప్రభుత్వం ఎత్తివేసిన కేసులపై పునర్విచారణ కోసం హైకోర్టుకు అప్పీల్ కు వెళ్లాలంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ని ఆదేశిస్తూ హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ 2016లో తుని సమీపంలో ముద్రగడ పద్మనాభం సహా ఇతర కీలక నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సభ ఉద్రిక్తం గా మారిందిఅదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అటుగా వెళుతున్న రత్నాచల్ ఎక్స్ప్రెస్ ను తగుల పెట్టడం దేశవ్యాప్తంగా ఎంత సంచలనాత్మకంగా మారాయో తెలిసిందే. అప్పుడు అధికారం లో ఉన్న టిడిపి ప్రభుత్వం దీనిపై సీరియస్ గా స్పందించింది. సంపూర్ణ దర్యాప్తుకు ఆదేశించడమే కాకుండా ముద్రగడ సహా కేరకనేతలందరిపై కేసులు నమోదు చేసింది.మరో వైపు ఇలాంటి విషయాల్లో అత్యంత కఠినంగా ఉండే రైల్వే డిపార్ట్మెంట్ తనదైన సెక్షన్ లు నమోదు చేస్తూ విచారణ ప్రారంభించింది.అయితే 2019 అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాపు ఉద్యమకారులపై నమోదైన కేసులను ఎత్తివేసింది. విజయవాడలోని 7 వ మెట్రోపాలిటన్ అదనపు జడ్జ్, కోర్ట్ ఫర్ రైల్వేస్ ఈ కేసులను 2021 లో కొట్టివేశారు. అయినప్పటికీ రైల్వే శాఖ తర్వాత ముద్రగడ సహా కొందరికి సమన్లు జారీ చేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ కేసును తిరగతోడాలని నిర్ణయించింది. క్రొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ నాగరిక సురక్ష సంహిత (%దీచీ% ) 2023 లోని యాక్ట్ నెంబర్ 46 ప్రకారం ఈ కేసు కొట్టి వేత పై పై కోర్టు కు అప్పిలుకు వెళ్లాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ని ఆదేశించింది. సంబంధించి రాష్ట్ర హోంశాఖ దీనికి సంబంధించిన ఆర్డర్ ను రిలీజ్ చేసింది. దీనితో ముద్రగడ పద్మనాభం సహా ఆనాటి కేసులు ఎదుర్కొన్న వారందరికీ మరోసారి న్యాయపరమైన చిక్కులు తప్పవని తెలుస్తోంది. మరి దీని పరిణామాలు రానున్న రోజుల్లో ఏవిధంగా ఉండనున్నాయో చూడాలి.

# ఇక బెంగళూర్ ప్రయాణం ఈజీ

**హైదరాబాద్ పెన్ పవర్:**
అనంతపురం వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. అనంతపురం వాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది. అనంతపురం – బెంగళూరు మెము రైలు ప్రారంభం కానుంది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జూన్ 4వ తేదీ అనంతపురం – బెంగళూరు మెము రైలు ప్రారంభం కానుంది. జూన్ నాలుగో తేదీ మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జెండా ఊపి అనంతపురం – బెంగళూరు మెము రైలు ప్రారంభించనున్నారు. అయితే ప్రస్తుతం ఈ మెము రైలు శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం–బెంగళూరు మధ్య నడుస్తోంది. అయితే అనంతపురం వరకూ ఈ మెము రైలును పొడిగించాలని ఎన్నో ఏళ్ల నుంచి స్థానికులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మెము రైలు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. దీంతో స్పందించిన రైల్వేశాఖ పుట్టపర్తి – బెంగళూరు మెము రైలును అనంతపురం వరకు పొడిగించింది. అనంతపురం నుంచి బెంగళూరుకు నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. హైదరాబాద్ మహానగరంతో పోలిస్తే.. అనంతపురం వాసులకు బెంగళూరు దగ్గరగా ఉంటుంది. దీంతో ఉద్యోగాల కోసం విద్యార్థులు, ఉపాధి కోసం కూలీలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనంతపురం నుంచి బెంగళూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లాలంటే హైదరాబాద్, ముంబై, కాచిగూడ, విజయవాడ నుంచి వచ్చే రైళ్లల్లో ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే రిజర్వేషన్లలో సీట్లు నిండిపోవటంతో అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లాలంటే స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇక బస్సులలో వెళ్దామంటే ఛార్జీల భారం. ఈ నేపథ్యంలో మెము రైలు అందుబాటులోకి వస్తే తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న అనంతపురం – బెంగళూరు మెము రైలులో అనంతపురం నుంచి బెంగళూరుకు ఛార్జీ రూ.50 ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 66559 నంబరుతో మెము రైలు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 8.35 గంటలకు బయల్దేరుతుంది. ఈ రైలు మధ్యాహ్నం 12.23 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటుంది. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 1.05కు, అనంతపురం రైల్వేస్టేషన్‌కు 1.55 గంటలకు చేరుకుంటుంది. అనంతరం తిరుగు ప్రయాణంలో 66560 నంబరుతో అనంతపురం – బెంగళూరు మెము రైలు బయల్దేరనుంది. ప్రతి రోజూ మధ్యాహ్నం 2.10 గంటలకు అనంతపురం రైల్వేస్టేషన్‌లో బయలుదేరి.. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 3.00 గంటలకు చేరుకుంటుంది. సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 3.50కు చేరుకుంటుంది. అలాగే రాత్రి 7.50 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని రైల్వేశాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు అనంతపురం – బెంగళూరు – అనంతపురం మెము రైలు పుట్టపర్తి, సోమేశ్వర, విదురాశ్వర్థం, కొత్తచెరువు రైల్వేస్టేషన్, బాసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయపల్లె స్టేషన్లలో ఆగుతుంది.



# కార్పొరేట్ స్టైల్ లో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
విజయవాడలో కొత్తగా నిర్మించిన సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభమైంది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ మోడల్ పోలీస్ స్టేషన్‌గా రికార్డు సృష్టించిందని.. ఇది కార్పొరేట్ ఆఫీస్‌లా ఉందన్నారు. ఈ పోలీస్ స్టేషన్‌ను 320 గజాల స్థలంలో రూ. 2 కోట్లతో నిర్మించామని.. రాష్ట్రంలోనే జిమ్ కలిగిన మొట్టమొదటి పోలీస్ స్టేషన్ ఇదే అన్నారు. మహిళలకు, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా దీనిని నిర్మించామని.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 200 కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచడానికి ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ఉపయోగించామని.. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థుల ఆటకట్టిస్తున్నారని ప్రశంసించారు. ఎలాంటి నేరం జరిగినా వెంటనే నిందితులను పోలీసులు పట్టుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందన్నారు హోం మంత్రి అనిత. తెనాలిలో రౌడీ షీటర్ల ఘటనపై కూడా స్పందించారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదే.. తప్పు చేసిన వారికి కులం ఏంటి మతం ఏంటి' అన్నారు. 'పోలీసులపై దాడి చేసేవారికి కూడా రాజకీయ రంగు పులమడం సరికాదు.. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారు' అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అమరావతికి వెళ్తే రాళ్లు విసిరి భావ స్వేచ్ఛ ప్రకటన అని అన్నారని.. . టీడీపీ ఆఫీసుపై దాడి చేస్తే తమ కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ అనలేదా అని గతంలో చేసిన కామెంట్స్‌ను ప్రస్తావించారు. తాము పరదాలు కట్టుకునో, దాక్కుని వెళ్లడం లేదని.. ప్రజలతో, ప్రజల మధ్య తిరుగుతున్నామన్నారు హోంమంత్రి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు లేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీస్ శాఖ సీఎం, హోం మంత్రి చేతుల్లో లేదని.. సజ్జల కనుసన్నల్లోనే నడిచిందన్నారు అనిత. తాము పోలీసులకు చట్టపరంగా పని చేసే స్వేచ్ఛను ఇచ్చామని.. వైఎస్సార్‌సీపీ సిగ్గు లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులను అరెస్టు చేస్తూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి రవాణా చాలా వరకు తగ్గిందని.. ఒడిశా నుంచి కొంత రవాణా జరుగుతోందన్నారు. అలాగే జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేలో పోలీసులు సైతం పాల్గొంటారన్నారు.'విజయవాడ

సత్యనారాయణపురంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ను డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బోండా ఉమమహేశ్వరరావుగారితో కలిసి ప్రారంభించడం జరిగింది. అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్న పదానికి అర్థం చెప్పేలా పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు పోలీస్ స్టేషన్ లోనే యోగా, జిమ్ రూములు నిర్మించడం జరిగింది. మహిళలు ఫిర్యాదు చేయడానికివచ్చిన సమయంలో వారి పిల్లల కోసం ప్లే జోన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ను మోడల్ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దేలా కృషి చేసిన అధికారులకు నా అభినందనలు' అంటూ ట్వీట్ చేశారు.

# విలవిలలాడుతున్న సోమశిల చేప

**హైదరాబాద్ పెన్ పవర్:**
సోమశిల చేప విలవిలలాడుతోంది. చేపల వేట నిషేధ సమయంలోనూ అక్రమంగా చేపల వేట యథేచ్ఛగా కొనసాగుతుండటంతో నిజమైన మత్స్యకారుల ఉపాధికి గండి పడుతోంది. సైజు రాకుండానే చేపలను అక్రమ వేటగాళ్లు ఊడ్చేస్తుండటంతో మత్స్య సంపద ఖాళీ అవుతోంది. అలివి గాని చేపలవేటతో ఎదుగుదల లేకుండానే చేప పిల్ల బయటపడి ఎండిపోతోంది. నిషేధిత వలతో సోమశిల లో సైజుకు రాని చిన్న పిల్ల చేపలను సైతం ఊడ్చి వేస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల నుండి ఒంటిమిట్ట, గోపవరం, అట్లూరు మండలాల పరిధిలోని సోమశిల బ్యాక్ వాటర్ లో యథేచ్ఛగా చేపల వేట సాగుతున్నా.. వాహనాల్లో చేపలను తరలిస్తున్నా అటు మత్స్యశాఖ అధికారులు కానీ ఇటు అటవీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేపల మాఫియాకు అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. చేపల వ్యాపారులు కొందరు మాఫియాను తలపిస్తూ రోజుకు లక్షలాది రూపాయల మత్స్య సంపదను తోడేస్తున్నారు. 30 నుంచి 40 మందికి లైసెన్సులు ఉన్నట్టు తెలుస్తున్నా సోమశిల వెనక జలాల్లో వందల సంఖ్యలో వేటగాళ్లు జాతరను తలపించేలా చేపలవేట సాగిస్తున్నారు. రిజర్వు ఫారెస్ట్ లో కి వెళ్లేందుకు అనుమతులు లేకున్నా వాహనాలు వెళుతూనే ఉన్నాయి. కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన వేటగాళ్లు చేపలు వేటాడితే ఆ చేపలను వ్యాపారుల వాహనాల్లో బయటకు తరలిస్తున్నారు. సోమశిల బ్యాక్ వాటర్స్ లో చేపల మాఫియా పిల్ల,పెద్ద చేపలన్న తేడా లేకుండా వూడ్చేస్తోంది చేపల వేటలో ఆరితేరి, అనుభవం కలిగిన కోస్తా జిల్లాలోని కాకినాడ,తుని తదితర ప్రాంతాల వేటగాళ్లను తీసుకొచ్చి మరీ మాఫియా చేపలవేట సాగిస్తోంది. అలివి వల వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ, వీటితోనే వేటాడుతుండడంతో సైజుకు రాని చిన్న చేపలు, ఎదుగుదల లో ఉండే చేపలు సైతం బయట పడుతున్నాయయి. ఈ కారణంగా చేపలు పెద్దవి కాకుండా మత్స్య సంపదకు గండి కొడుతున్నారు . నలుసు లాంటి చేపలు అయితే కుప్పలు కుప్పలుగా పడేయడం, చిన్న చేపలను ఎండవేసి టన్నుల కొద్దీ అమ్ముకోవడం జరుగుతుంది.
చేపలు పట్టే వారికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇచ్చే లైసెన్స్ లు జిల్లాలో 30 నుంచి 40 మందికి మాత్రమే ఉండగా వాటిని అడ్డుగా పెట్టుకుని వందల మందితో చేపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం 20 వేల రూపాయలు కోస్తా ప్రాంతంలో మత్స్య కారులు తీసుకుంటూ ఇక్కడికి వచ్చి చేపలు పట్టడం జరుగుతుంది. జిల్లాలో ఉండే లైసెన్స్ లు కూడా చాలా మటుకు ఫోటోలు ఒకరివి ఉంటే మరొకరి
పేరు తో లైసెన్స్ ఉంటుందని సమాచారం. ఈ రకంగానూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఒక అధికారి వీటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడంతో తో కొందరు మళ్ళీ లైసెన్స్ లు కోర్టు ద్వారా తీసుకున్నట్లు సమాచారంచేపల మాఫియా దాటికి అసలైన మత్స్యకారులు నానా కష్టాలు పడుతున్నారు. సోమశిల లో చేపలు ఎదిగితే అవి వర్షాకాలంలో సగిలేరు. పెన్నా నదులు ప్రవహించేటప్పుడు నీటికి ఎదురెక్కి వస్తాయి. దీంతో వీటి ప్రాంతాల పరివాహ ప్రాంత అడుగుల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళి జీవనం సాగిస్తుంటారు. ప్రస్తుతం ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో చివరకు కూలీ పనులకు వెళుతున్నారు. సోమశిల బ్యాక్ వాటర్ లోని గోపవరం ,అట్లూరు , ఒంటిమిట్ట ,నందలూరు మండలాల్లో పెద్ద ఎత్తున చేపల వేట సాగుతోంది, గోపవరం మండలం లోని గట్టుపల్లి ,బ్రాహ్మణ ,ప్రాంతాలు అట్లూరు మండలంలోని బ్యాక్ వాటర్ ప్రాంతంలో చేపల మాఫియా కూలీలను తిష్ట వేయించి వేటాడిస్తోంది. ఒంటిమిట్ట మండలంలోని వెనుక జలాల్లో కూడా ఈ వేట ఎదేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు వారాల క్రితం గోపవరం మండలంలో చేపలతో వెళుతున్న ఒక వాహనాన్ని ఫారెస్ట్ అధికారులు పట్టుకుని ఫిషరీస్ శాఖకు అప్పజెప్పారు. అంతేకాదు నెల్లూరు రోడ్డు లో రెండు చోట్ల చెక్ పోస్టులు ఉన్నా కూడా ఈ చేపల వాహనాలు తిరుగుతూ ఉండడం గమనార్హం. చేపల మాఫియా రోజూ టన్ను పెద్ద సైజు చేపలు వేటాడితే చిన్న చేపలు మరో టన్ను వరకు వేటాడుతున్నారు. ఇవి రెండు లక్షల రూపాయలు మేరకు విలువ చేస్తాయని చెప్పుకొస్తున్నారు .పెద్ద చేపలను కడప, కేరళకు, కలకత్తా లకు తరలిస్తుండగా ఎండు చేపలను అక్కడే ఎండబెట్టి విజయవాడకు తరలిస్తున్నారు. ఒక కేజీ ఎండు చేపలు రూ.130 ప్రకారం పచ్చి చేపలు అయితే 70 నుంచి 80 రూపాయలు వరకు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు
తెలుస్తోంది. ఇలా అడ్డూఅదుపు లేకుండా వేట సాగిస్తుండడంతో సోమశిల మత్స్య సంపద మటుమాయం అయ్యే పరిస్థితి నెలకొంది. రిజర్వ్ ఫారెస్ట్ లోకి అనుమతి కుండా ఎవరూ ప్రవేశించకూడదు .అంతే కాదు రెవెన్యూ ఫారెస్ట్ లోకి కూడా అనుమతి లేకుండా వాహనాలకు ప్రవేసించ కూడదు. అయితే రిజర్వుఫారెస్ట్ నుంచే చేపల వాహనాలు తిరుగుతున్నా వాటిని అదుపు చేయడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమౌతున్నారు. గతంలో చేపల వేట మాటున ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. చేపల రవాణా పేరుతో ఇప్పుడు కూడా వాహనాలు, వేటగాళ్లు తిరుగుతూ ఉండడంతో ఎర్రచందనం రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ బిజెపి పార్టీల ఫ్లెక్సీలని తొలగించని అధికారులు బిఆర్ఎస్ ఫ్లెక్సీలను ఎందుకు తొలగిస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన నాయకుడు మాజీమంత్రి హరీష్ రావు పుట్టినరోజుకి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తొలగిస్తారా. కెసిఆర్ పుట్టినరోజు ,తన పుట్టినరోజు తో పాటు బిఆర్ఎస్ రజతోత్సవం కార్యక్రమాలు అవ్వకముందే వేసిన ఫ్లెక్సీలు తీస్తారా. గాంధీభవన్ వద్ద బిజెపి పార్టీ ఆఫీస్ వద్ద నెలల తరబడి ఉంటున్న ఫ్లెక్సీలను ఎందుకు తీయాట్లేదని ప్రశ్నించారు.
బిఆర్ఎస్ భవన్ ముందు ఉన్న ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు.
బిఆర్ఎస్ పార్టీ నాయకులను.. ఫ్లెక్సీలను చూస్తే కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుంది. ఫ్లెక్సీలను తొలగించే అధికారులు ఒకే పార్టీకి తొత్తులుగా పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అధికారులు చేసే పనులను గుర్తుపెట్టుకుంటున్నాం. అతి ఉత్సాహం చూపే అధికారులకు వడ్డీతో సహా లెక్కలు చెల్లిస్తామని అన్నారు.

# ఏటీఎంలో చోరీ యత్నం

**హైదరాబాద్ పెన్ పవర్:** పారిశ్రామిక వాడ ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏటిఎం లో చోరీకి విఫలయత్నం జరిగింది. ఏటిఎం మిషన్ పగలగొడుతుండగా అలారం మోగడంతో దొంగ పరారైయాడు. మంగళవారం తెల్లవారు జామున 03:01 నుండి 03:24 మధ్యలో గుర్తు తెలియని నేరస్తుడు బీరప్ప బస్తీ, బొల్లారం లో గల హెచ్డిఎఫ్సీ ఏటీఎం ను పగులగొట్టి డబ్బులు దొంగతనం చేయుటకు ప్రయత్నం చేసి విఫలం అయినాడు. సీసీ ఫుటేజ్ తో పోలీసులు విచారణ చేపట్టారు. ఐడిఏ బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ కు రష్యా మరిన్ని ఆయుధాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం%–%పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదోతరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం %హబ–57జు% ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం%–%పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం %హబ–57జు% ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం%–%పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదోతరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం %హబ–57జు% ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. భారతదేశ సూపర్%–%30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను %హబ–57జు% కలిగి ఉంటుంది. వాటిలో %–%ఆధారితరాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్%–%30 ప్రోగ్రామ్‌తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం (%×ూఫీ) ాబ–57జు% ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్%–%టు%–%ఎయిర్, ఎయిర్%–%టు%–%సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. %హబ–57జు% సమర్పణ సూపర్%–%30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది %×ూఫీ ాబ–30వీఖ×% విమానాల అప్‌గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ %హబ–57జు% సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్%–%30 జెట్‌లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్‌లకు ఉపయోగపడుతుంది. ఈ అనుసంధానం %హబ–57జు% భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుంచిగాలికి క్షిపణి, గాలి నుంచిఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా %హబ–57జు% లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్‌లో అమర్చిన %=–37వీ% క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.

# ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** త్వరలోనే కేబినెట్ విస్తరణ జరగబోతున్నందున ఆశావహులంతా ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో ఉండేదెవరో ఊడేదెవరూ అనుకుంటూ గాడ్ ఫాదర్స్‌ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలని ఎక్కువ మంది డిసైడయ్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు. నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారంనాడు ఇన్ఛార్జ్‌ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉంటున్నా కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే మరో ఎమ్మెల్సీ విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ,.. మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్ఛార్జ్‌ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం%ౌ% ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో మీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా%ౌ% వీళ్లందరిదీ ఒకటే ఆలోచగా చెప్పుకుంటున్నారు. అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది పోతే పోయింది మనం కూడా ఓ ట్రయల్ వేస్తే%ౌ% తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది నాయకుల అభిప్రాయంగా తెలుస్తోంది. కానీ%ౌ% ఇక్కడే అసలైన డౌట్ వస్తోందట కొందరికి. రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్‌ని అడిగితే.. మంత్రి పదవులు ఇప్పిస్తారా? పదవులు ఎవరికి ఇవ్వాలో ఇన్ఛార్జే పార్టీ పెద్దలకు సూచిస్తున్నారా? ఆమెకు ఆ స్థాయి పవర్ ఉందా అని చర్చించుకుంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. పార్టీ పదవులంటే%ౌ% నేరుగా పిసిసి అధ్యక్షుడికో, ఏఐసీసీలోనో చెప్పి రికమెండ్ చేయొచ్చు. కానీ%ౌ% కేబినెట్ బెర్త్‌ల పవర్‌ని కూడా మీనాక్షి నటరాజన్‌కు ఇచ్చారా అలా లేనప్పుడు వీళ్ళంతా వెళ్ళి ఆమెను ఎందుకు కలుస్తున్నారన్నది పార్టీలోని కొన్ని వర్గాలను వేధిస్తున్న ప్రశ్న. కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందో ఇప్పటికీ ఒక డేట్ అంటూ ఫిక్స్ అవలేదు. కానీ.. ఈ మీటింగులు, నాకు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న పోటా పోటీ విన్నపాలతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. అదే సమయంలో కేడర్లో సైతం గందరగోళం పెరుగుతోందట.

# రామ్మోహననాయుడికి ప్రమోషన్...

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు పార్టీలోనూ ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు తెలిసింది. నిజానికి మహానాడులో నారా లోకేశ్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని అనుకున్నారు. కానీ మహానాడులో అది జరగలేదు. లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తుంది. సీనియర్ నేతల నుంచి జూనియర్ నేతల వరకూ నారా లోకేశ్ కు కీలకమైన పదవి అప్పగించాలని డిమాండ్ వినిపించినా చంద్రబాబు నాయుడు మాత్రం ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెట్టారు. అయితే కేవలం మహానాడులో నారా లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గి ఉండవచ్చన్న భావన అందరిలోనూ వ్యక్తమవుతుంది. నారా లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం చిటికెలో పని. ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఎందుకంటే ఇప్పటికే నారా లోకేశ్ పార్టీలో కీలక నేతగా ఎస్టాబ్లిష్ అయ్యారు. నారా లోకేశ్ కు పదవి ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. టీడీపీలో వారసత్వ రాజకీయాలు మాత్రమే కాకుండా యువగళం పాదయాత్రతో పార్టీని మరోసారి అధికారంలోకి తేవడంలోనూ లోకేశ్ పాత్రను కాదనలేం. అయితే ఇదే సమయంలో లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే బాగుండదని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈ మేరకు ముందుగా లోకేశ్ టీంను రెడీ చేసి తర్వాత ఆయనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లుంది. ముఖ్యంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు ముందుగా పదోన్నతి కల్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయనకు పార్టీలో కీలకమైన బాధ్యతలను అప్పగించి తర్వాత లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పొలిటి బ్యూరోలో కూడా సమూలమైన మార్పులు చేపట్టడంలో భాగంగా రామ్మోహన్ నాయుడును పొలిట్ బ్యూరోలోకి తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అందుకే లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చే దాని కంటే ముందు రామ్మోహన్ నాయుడుకు ప్రమోషన్ కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారని తెలిసింది. పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడమే కాకుండా పార్టీలో కూడా కీలకమైన పదవి ఇస్తారంటున్నారు. ఆయనకు పదవి ఇస్తే ఇన్ని సమస్యలా? మహానాడు ఏర్పాట్లను... మహానాడు మూడు రోజుల ఏర్పాట్లను కూడా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పర్యవేక్షించడం, ఆయనకే ఈ బాధ్యతలను అప్పగించడం, మహానాడు సూపర్ సక్సెస్ కావడంతో ఇక నాయుడుగారి అబ్బాయికి పదోన్నతి గ్యారంటీ అని అంటున్నారు. గత ఎన్నికలకు ముందే రామ్మోహన్ నాయుడును అసెంబ్లీకి పోటీ చేయించాలనుకున్నా, అచ్చెన్నాయుడు రూపంలో కొంత అడ్డంకి ఏర్పడింది. ఈసారి రామ్మోహన్ నాయుడును శాసనసభకు పోటీ చేయించి లోకేశ్ కు చేదోడు వాదోడుగా ఉండేలా చూడాలని కూడా చంద్రబాబు డిసైడ్ అయినట్లు పార్టీలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందుకు తగినట్లుగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు చంంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా అలాగే కనపడుతుంది.

# నాగబాబుకు అడగడుగునా అడ్డంకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో పవన్ కల్యాణ్ పునరాలోచనలో పడినట్లు కనపిస్తుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. ిప్పుడు నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. అది పార్టీకి కొంత ఇబ్బందిగా మారుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన అంటే ఒకే సామాజికవర్గానికి చెందిన పార్టీగా ముద్రపడటం ఇష్టంలేని పవన్ కల్యాణ్ నాగబాబు కు మంత్రి పదవి విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు తెలిసింది. మరొకవైపు కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. చంద్రబాబు కేబినెట్ లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. జూన్ నెలలో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఒక్క పదవిని ఖాళీగా ఉంచారు. వంగవీటి రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడానికి కూడా అదే కారణమని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటే ఇంకా ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు ముందు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అనుకున్నప్పటికీ ఇలాంటి డిస్కషన్స్ వల్ల పార్టీకి నష్టం చేకూరుతుందని, జనసేనను ఒక సామాజికవర్గానికి కట్టే ప్రయత్నం తామే చేసుకున్నట్లవుతుందని పవన్ కూడా నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే ఎమ్మెల్సీతో సరిపెడుతున్నారు. ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపాలని అనుకున్నా, జనసేన తరుపున లింగమనేనిని పంపాలని నిర్ణయించడంతో నాగబాబును ఎమ్మెల్సీగా ఎంపిక చేశారంటున్నారు. చంద్రబాబు స్ట్రాటజీ ఇది ముందుకు వెళ్లడంపై... ఇప్పటివరకూ అందుతున్న సమాచారాన్ని బట్టి మంత్రి వర్గ విస్తరణ జూన్ 12వ తేదీ న గాని, తర్వాత గాని ఉండకపోవచ్చని టాక్ బాగా వినపడుతుంది. విస్తరణ నాగబాబు కోసమే పెట్టారన్న అభిప్రాయం కూడా ప్రజల్లో కలుగుతుందని, నాగబాబును తాము మంత్రిపదవిలోకి తీసుకుంటే బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గాల్లో కూడా ఆలోచన బయలుదేరి పార్టీని దూరం పెట్టే అవకాశముందని భావించి పవన్ కల్యాణ్ ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే వెనక్కు తగ్గరు. మరి నాగబాబు విషయంలో ఇన్నిసమస్యలు వచ్చి పడతాయని తెలిసినా పవన్ ముందుకు వెళతారా? లేదా? అన్నది మరో పది రోజుల్లో తెలియనుంది.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వాడిశలేరు గ్రామం హైవే లో జరిగిన రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కవల గొయ్యి గ్రామానికి చెందిన రెండు కుటుంబ లు సోమవారం కాకినాడ బీచ్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయం లో వాడిశలేరు హైవేరోడ్డు లో ఆగి ఉన్న లారీ ని డీకొట్టడం తో ప్రమాదం జరిగింది. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక ఐదేళ్ల చిన్నారి వుంది. గాయాపడిని ముగ్గరిని ఆసుపత్రికి తరలించారు. మృతులు రేలంగి శివన్నారాయణ, రేలంగి దేవి లలిత, రేలంగి వర్షిత, తీగిరెడ్డి శివ తీగ రెడ్డి సాన్వి .

# పరవాడలో లారీ బీభత్సం

**హైదరాబాద్ పెన్ పవర్:** పరవాడ మండల పరిథిలో లారీ బీభత్సం సృష్టించింది. గాజువాక అనకాపల్లి రహ దారిపై లంకెలపాలెం సిగ్నల్స్ వద్ద అదుపు తప్పిన ఏపీ 39 యూసి 4551 బొగ్గు లారీ ఒక్క సారిగా సిగ్నల్స్ పైకి దూసుకు వచ్చింది ఈ ప్రమాదంలో ఓ ఆటో,కారు పూర్తిగా ధ్వంసం కాగా ఇద్దరు గాయపడ్డారు ప్రమాదంలో మరో కారు ధ్వంసమైంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకున్నారు లారీ డ్రైవర్ పరారయ్యాడు,డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు లారీలో వున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ప్రమాదానికి గల కారణాలను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు వాహన దారుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా రాక పోకలను పునరుద్దరించారు.

# జగన్ లో ఎంత మార్పో...

**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు. ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది..అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%ూ% లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్



నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.ఇటీవల పోలీసు దాడిలో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబీకులను పరామర్శించారు. వారికి తాము అండగా నిలుస్తామన్న భరోసా ఇచ్చారు. ఇక జూన్ 3వ తేదీన పోలీసు వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. రెంటపాళ్ల ఉప సర్పంచ్ పోలీసు వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వనున్నారు. అలాగే గ్రామంలో నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఈ చర్యల ద్వారా తాను కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానన్న సంకేతాలను క్యాడర్ లోకి బలంగా పంపనున్నారు.

# 3,673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణం

**హైదరాబాద్ పెన్ పవర్:**
అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్–1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్–1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 48వ సీఆర్డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. జీఏడీ టవర్: రూ. 882 కోట్లతో నిర్మించే ఈ టవర్‌ను ఎన్.సి.సి. దక్కించుకుంది.
హెచ్.ఓ.డి. టవర్–1 %ఽ% 2: రూ. 1,487 కోట్లతో నిర్మించే ఈ టవర్ల బాధ్యతను షాపూర్జీ అండ్ పల్లంజీ సంస్థకు అప్పగించారు.
హెచ్.ఓ.డి. టవర్–3 %ఽ% 4: రూ. 1,304 కోట్లతో నిర్మించే ఈ టవర్ల నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీ చేపడుతుంది.
ఈ కంపెనీలు త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన అంతా ఒకే చోట జరిగేలా ఈ ఐదు టవర్లను నిర్మిస్తున్నారు. 2014–19 మధ్య రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల పనులు కొనసాగుతాయి.
రెండో దశ ల్యాండ్ పూలింగ్: 40 వేల ఎకరాలకు సన్నాహాలు అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 40,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**భూమి అవసరం దేనికి?**

హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తరహాలో అమరావతిలో 5,000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం.

**2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్.**

మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా నగరం.
మొత్తంగా, ఈ ప్రాజెక్టులకు సుమారు 10,000 ఎకరాల భూమి అవసరమని మంత్రి తెలిపారు. భూసేకరణ లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమి సేకరించాలా అనే దానిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం 217 చ.కి.మీ.కే అనుమతి ఉంది. ఈ పరిధిని మరింత పెంచేందుకు అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది విద్య, ఆరోగ్య సంస్థల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# నకిలీ విత్తనాలు ముంచేస్తున్నాయి...

**హైదరాబాద్ పెన్ పవర్:**
నకిలీ విత్తనాల వల్ల పంటలు సరిగా పండవు. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. కల్తీ, నకిలీ విత్తనాలు అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ అవసరం.నకిలీ విత్తనాల వల్ల పంట తెగుళ్లకు గురవుతుంది. దిగుబడి తగ్గుతుందితెలంగాణతో సహా అనేక రాష్ట్రాలు, కల్తీ విత్తనాల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీయడం కాదు. అంతకుమించి రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వారి ఆశలను చెదరగొడుతోంది. రుతుపవనాలు ఆశలు చిగురింపజేసే వేళ, నకిలీ విత్తనాల వ్యాప్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తోంది.నకిలీ విత్తనాల సమస్య లోతుగా పాతుకుపోయింది. రైతులు, మెరుగైన దిగుబడుల ఆకాంక్షతో, లేదా తక్కువ ధరలకు ఆశపడి, మోసపూరిత వ్యాపారుల వలలో పడుతున్నారు. ఈ విత్తనాలు నాణ్యతలేనివి కావడంతో, పంటలు సరిగా పండవు. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు.ఈ సమస్యను అరికట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఉదాహరణకు, తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించడం, సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో మరింత సమగ్రమైన, నిరంతర, బహుముఖ న్యాయపరమైన కార్యాచరణ అవసరంరాష్ట్రాలు తమ సొంత విత్తన చట్టాలను రూపొందించాలని ఆకాంక్షిస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర విత్తన చట్టం 1966 పరిమితులు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కేంద్ర చట్టం కింద నేరాలకు విధించే శిక్షలు చాలా తక్కువగా (మొదటి నేరానికి ?500 జరిమానా) ఉండటం, అక్రమ వ్యాపారులకు స్వేచ్ఛనిస్తోంది. రాష్ట్రాలు తమ సొంత చట్టాలను తీసుకురావడాన్ని కేంద్రం నిలిపివేయమని సూచించడం కేంద్ర చట్టానికి సవరణలు పెండింగ్‌లో ఉన్నందున, ఒక నియంత్రణపరమైన గందరగోళాన్ని సృష్టిస్తుంది.తెలంగాణ 2017లో తన సొంత చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది, అది కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ఈ అధికార పరిధికి సంబంధించిన గందరగోళం రాష్ట్రాలు తమకు తగిన కఠినమైన శిక్షలను విధించకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన నిబంధనలను అమలు చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మరింత కఠినమైన కేంద్ర చట్టం లేదా రాష్ట్రాలకు తమ సొంత కఠినమైన నిబంధనలను, రైతుల కోసం త్వరితగతిన న్యాయ సహాయాన్ని అందించడానికి అధికారం ఇవ్వడం అత్యవసరం.ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమష్టి సహకార ప్రయత్నం అవసరం, ప్రతి శాఖకు నిర్దిష్ట కీలక బాధ్యతలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఈ పోరాటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. మార్కెట్‌లో విక్రయించే అన్ని విత్తనాలకు కఠినమైన పరీక్షలు ధృవీకరణ ప్రక్రియలను అమలు చేయాలి. తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల నాణ్యత నియంత్రణ విభాగాలు ప్రయోగశాలల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలి. లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలను విక్రయించేలా చూసుకోవాలి. వారి స్టాక్‌లను ప్రామాణికత నాణ్యత కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, నిజమైన విత్తనాలను గుర్తించడం, గుర్తింపు పొందిన డీలర్ల నుండి కొనుగోలు చేయడం, బిల్లులు అడగడం విత్తన ప్యాకెట్లను సాక్ష్యంగా ఉంచుకోవడం గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన నిరంతర కార్యక్రమాలను నిర్వహించాలి. వ్యవసాయ పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి, విత్తన రిటైల్ అవుట్‌లెట్లు వ్యక్తిగత విక్రేతలను పర్యవేక్షించాలి, ఉల్లంఘనలపై తక్షణమే చర్య తీసుకోవాలి. తయారీదారుల నుండి రైతుల వరకు విత్తనాల మూలాన్ని కదలికను ట్రాక్ చేయడానికి వ్యవస్థలను అమలు చేయాలి, ఉదాహరణకు బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.రెవెన్యూ శాఖ విత్తన నాణ్యతలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల ద్వారా కీలకమైన సహాయక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్లు, పరిపాలనా అధిపతులుగా, వ్యవసాయ పోలీసు శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడంలో, సంయుక్త టాస్క్‌ఫోర్స్‌లు సమర్థవంతంగా పనిచేసేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషిస్తారు.
ఖచ్చితమైన భూ రికార్డులు రైతు డేటాబేస్‌లను నిర్వహించడం వల్ల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవచ్చు. నేరస్థులపై %ూణ% చట్టం వంటి చట్టాలను అమలు చేయడంలో, చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకోవడం ద్వారా న్యాయ ప్రక్రియను సులభతరం చేయాలి.పోలీసు శాఖ అక్రమ వ్యాపారంపై చర్యలు అమలు చేసే విభాగం. నకిలీ విత్తనాలు రాష్ట్ర సరిహద్దుల గుండా అక్రమంగా రవాణా అవుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల నుండి ఇలాంటి ప్రవాహాన్ని నిరోధించడానికి రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. అంతర్–రాష్ట్ర అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర రాష్ట్రాల పోలీసు విభాగాలతో సమన్వయం అవసరం. కేసులు త్వరగా నమోదు అయ్యేలా చూసుకోవాలి దర్యాప్తులు సమగ్రంగా జరిగి, నేరాలకు శిక్షలు పడేలా చూడాలి.

నకిలీ విత్తనాలను ఎలా అరికట్టాలి

జైలు శిక్ష గణనీయమైన జరిమానాలతో సహా కఠినమైన శిక్షలను విధించడానికి కేంద్ర విత్తన చట్టానికి తక్షణ సవరణల కోసం రాష్ట్రాలు ఒత్తిడి చేయాలి, లేదా రాష్ట్రాలకు సమర్థవంతంగా చట్టాలు చేయడానికి మరింత స్వయంప్రతిపత్తి కల్పించాలి. వ్యవస్థాపరమైన చట్టపరమైన సంస్కరణలు అత్యవసరం. విత్తన ధృవీకరణను తప్పనిసరి పారదర్శక ప్రక్రియగా మార్చాలి. స్పష్టమైన లేబుల్స్, %ు=% కోడ్‌లు ఉండాలి. వీటి ద్వారా ధృవీకరణ వివరాలు, విత్తన మూలం, నాణ్యత హామీని తనిఖీ చేయడానికి వీలు కల్పించాలి.తయారీదారుల నుండి రైతుల వరకు విత్తన విక్రయాలను ట్రాక్ చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను అమలు చేయాలి. ఇది అన్ని విత్తన లావాదేవీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ప్రత్యేక %ు=% కోడ్ ఉండాలి, దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు విత్తనం యొక్క పూర్తి సమాచారం (తయారీదారు, బ్యాచ్ నంబర్, ధృవీకరణ, గడువు తేదీ) పొందగలిగేలా చేయాలి. స్థానిక భాషలో, మీడియా, రైతు ఉత్పత్తి సంస్థలు ఉపయోగించి విస్తృతమైన, ఏడాది పొడవునా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. నిజమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, లేబుల్‌లను ఎలా చదవాలి, కొనుగోలు రసీదులు ఖాళీ ప్యాకెట్‌లను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలి. %ు=% కోడ్‌లను ఉపయోగించి విత్తనాల ప్రామాణికతను ఎలా తనిఖీ చేయాలో వారికి శిక్షణ ఇవ్వాలి. అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అంకితమైన హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.జిల్లా, మండల స్థాయిలలో వ్యవసాయ, పోలీసు రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌ల ను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. వారికి స్పష్టమైన ఆదేశాలు జవాబుదారీతనాన్ని ఇవ్వాలి. సీనియర్ అధికారులచే క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం చాలా ముఖ్యం. గ్రామ స్థాయి కమిటీలు, రైతు సంఘాలను విత్తన నాణ్యతను పర్యవేక్షించడంలో అక్రమాలను నివేదించడంలో భాగస్వామ్యం చేయాలి. రైతులు ప్రభుత్వ ఏజెన్సీల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి. అధిక–నాణ్యత, నాణ్యమైన విత్తనాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి చట్టబద్ధమైన విత్తన కంపెనీలకు ప్రోత్సాహకాలు మద్దతును అందించాలి, తద్వారా చౌకైన, నకిలీ ప్రత్యామ్నాయాలకు డిమాండ్‌ను తగ్గించవచ్చు.నకిలీ కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా పోరాటం రాష్ట్రాల వ్యవసాయ భవిష్యత్తు కోసం చేసే పోరాటం. దీనికి అచంచలమైన నిబద్ధత, అంతర్–విభాగాల సహకారం, రైతుల నుండి చురుకైన భాగస్వామ్యం అవసరం. అప్పుడే రాష్ట్రాలలో నాటిన ప్రతి విత్తనం రైతు ఆశలకు ప్రతీకగా నిలుస్తుంది, మోసానికి తావుండదు.

# ఐపీఎల్ యుద్ధానికి బెట్టింగ్ మానియా..
# వరల్డ్ వైడ్ వేల కోట్ల బిజినెస్





యుద్ధం ఎలా ఉంటుంది.. వార్ ఎలా ఉంటుంది.. ఆ యుద్ధం కూడా 22 మంది.. ఓ గ్రౌండ్?లో దిగి బ్యాట్, బాల్?తో కొట్టుకుంటే ఎలా ఉంటుంది.. గెలుపు నీదా నాదా అన్నట్లు పోరాడుతుంటే ఎలా ఉంటుంది.. ఇద్దరు సమ ఉజ్జీలు హోరాహోరీగా పోరాడుతుంటే ఎలా ఉంటుంది.. వాళ్లకు ఏమోగానీ.. 140 కోట్ల మందికి నరాల తెగుతాయి.. బాల్ బాల్?కు టెన్షన్ పెరుగుతుంది.. అలాంటి హైఓల్టేజ్ మ్యాచే ఐపీఎల్ 2005 ఫైనల్.. మరి ఇలాంటి మ్యాచ్ జరుగుతుంది.. కుర్రోళ్లు ఊరికే ఉంటారా.. ఎవరికి వాళ్లు మ్యాచ్ ప్రిడిక్షన్స్ చెప్పేస్తారు.. బెట్టింగ్స్ కాసేస్తారు.. వస్తే వెయ్యి మామా.. పోతే వందే మామా.. వస్తే లక్ష మామా.. పోతే 10 వేలు మామా అన్నట్లు బెట్టింగ్స్ ఊపు మొదలైపోయింది. గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా 2025, జూన్, 3 రాత్రి 7.30 గంటలకు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ కోసం పోటీ పడుతున్నాయి. ఆర్సీబీ, పంజాబ్ టీముల మధ్య జరగనున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్?పై కోట్లలో బెట్టింగ్స్ జరుగుతున్నాయి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ ఇలా వేల కోట్లు చేతులు మారుతున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఎక్కడ చూసిన ఇదే టాపిక్.

సినిమా, పొలిటికల్, స్పోర్ట్స్ అని ఇలా ఏ రంగంలో చూసిన దీనిపైనే చర్చ. ఏ టీమ్ కప్ గెల్చుస్తుంది..? ఏ జట్టు కొత్త ఛాంపియన్?గా అవతరిస్తుంది..? అని డిస్కషన్స్. దీనిపై బెట్టింగ్స్. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో దేశంలోని మెట్రో నగరాలు ఫుల్ రష్?గా మారిపోయాయి. స్టార్ హోటల్స్, రెస్టారెంట్స్, బార్స్ ముందు హౌస్ ఫుల్ బోర్డ్స్ దర్శనమిస్తున్నాయి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ వేదికగా కోట్ల రూపాయిల బెట్టింగ్ జరుగుతోంది. పందెం రాయుళ్లు జోరు మీద ఉండటంతో పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. మెట్రో నగరాలపై నజర్ పెట్టారు.

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్?లపై నిఘా ఉంచారు. మొత్తానికి దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫైనల్ మానియా నడుస్తోంది. వేల కోట్లకు చేరింది ఐపీఎల్ ఫైనల్ మానియా. ఆర్సీబీ ఫైనల్?కు చేరటం.. ఫస్ట్ టైం కప్ కొడుతుందా లేదా అనే దానిపై జోరగా చర్చ నడుస్తోంది. ఇప్పటి వరకు 17 ఐపీఎల్ సీజన్లలో ఒక్క సారి కూడా కప్ కొట్టని కోహ్లీ.. అతడి కల ఈసారైనా నేరవేరుతుందా అని డిస్కషన్. ఈసారి కప్ పటిదార్ సేనదే అంటూ సోషల్ మీడియాలో జోరుగా ట్రోలింగ్ జరుగుతోంది. హాట్ ఫేవరెట్ కావడంతో ఆర్సీబీపై ఆరు కోట్ల బెట్టింగ్ పెట్టినట్లు ఎక్స్?లో హాలీవుడ్ సింగర్ డ్రేక్ రాయల్ ప్రకటన. హాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు ఐపీఎల్ ఫైనల్ మానియా.. బెట్టింగ్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. బెట్టింగ్స్ యాప్స్?లో ఇప్పటికే వందల కోట్లు పెట్టిన సమచారం. ఆర్సీబీ పైనే కాకుండా..

పంజాబ్ పైనా జోరుగా పందెలు కాస్తున్నారు. క్వాలిఫయర్ మ్యాచులో పటిష్టమైన ముంబైని మట్టికరిపించడంతో పంజాబ్ పై భారీగా పెరిగిన అంచనాలు. రెండు జట్లు ఇప్పటి వరకు ఒక్క కప్ కూడా కొట్టకపోవడంతో ఈ మ్యాచ్ పై నరాలు తెగే ఉత్కంఠ. ఎవరు గెలిచినా ఫస్ట్ టైం ఐపీఎల్ విన్నర్ గా అవతరించనున్నారు. 60 శాతం ఆర్సీబీ.. 40 శాతం పంజాబ్ పైనా బెట్టింగ్ రేషియో నడుస్తోన్నట్లు టాక్. ప్రిడిక్షన్స్ మాత్రం 50-50 అంటూ అంచనా.

# 17 సార్లు మిస్సయిన ట్రోఫీ 18వ సారి చిక్కింది...
# ఐపీఎల్-2025 ఛాంపియన్ ఆర్సీబీ

- ఆర్సీబీ విజేత: ఐపీఎల్ 2025 టైటిల్ కైవసం
- 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర
- ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై ఆర్సీబీ గెలుపు
- విరాట్ కోహ్లీ చిరకాల స్వప్నం సాకారం
- అహ్మదాబాద్‌లో బెంగళూరు అభిమానుల సంబరాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ సమరంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చరిత్ర సృష్టించింది. పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)తో జరిగిన హోరాహోరీ పోరులో విజయం సాధించి, తమ 17 ఏళ్ల సుదీర్ఘ ఐపీఎల్ టైటిల్ నిరీక్షణకు తెరదించింది. 18వ సీజన్ ఆడుతున్న ఆర్సీబీ, ఎట్టకేలకు తమ మొట్టమొదటి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ విజయంతో బెంగళూరు అభిమానుల దశాబ్దాల కల నెరవేరింది. ఐపీఎల్ ఆరంభం నుంచి టైటిల్ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఎట్టకేలకు తమ లక్ష్యాన్ని చేరుకుంది. మంగళవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్‌పై సమష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. దీంతో 17 సీజన్లుగా ఊరిస్తున్న ఐపీఎల్ ట్రోఫీని 18వ ప్రయత్నంలో సొంతం చేసుకుంది. ఈ చారిత్రక విజయంతో ఆర్సీబీ ఆటగాళ్లు, యాజమాన్యం, కోట్లాది మంది అభిమానులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 35 బంతుల్లో 43 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశాడు. అజ్మతుల్లా ఒమర్జాయ్ బౌలింగ్‌లో అతనే క్యాచ్ పట్టడంతో కోహ్లీ ఇన్నింగ్స్ ముగిసింది. అనంతరం రజత్ పటీదార్ (16 బంతుల్లో 26), లియామ్ లివింగ్‌స్టోన్ (15 బంతుల్లో 25) మెరుపులు మెరిపించారు. చివర్లో మయాంక్ అగర్వాల్ (24), జితేష్ శర్మ (24) కూడా విలువైన పరుగులు జోడించడంతో ఆర్సీబీ పోరాడగలిగే స్కోరును సాధించింది.

**లక్ష్యఛేదనలో తడబడ్డ పంజాబ్**

191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు శుభారంభం దక్కింది. ఓపెనర్లు తొలి 3.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 31 పరుగులు జోడించారు. అయితే, ఐదో ఓవర్‌లో జోష్ హేజిల్‌వుడ్ పంజాబ్‌ను దెబ్బతీశాడు. 24 పరుగులు చేసిన ప్రియాంశ్ ఆర్యను అవుట్ చేయడంతో పంజాబ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం ఆర్సీబీ బౌలర్లు క్రమంగా పట్టు బిగించారు. పంజాబ్ ఇన్నింగ్స్ 15 ఓవర్లు ముగిసేసరికి 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. ఆ సమయంలో క్రీజులో శశాంక్ సింగ్ (9 బంతుల్లో 10), నెహాల్ వధేరా (13 బంతుల్లో 14) ఉన్నారు. చివరి 30 బంతుల్లో పంజాబ్ విజయానికి 72 పరుగులు అవసరమవగా, అప్పటికే అవసరమైన రన్ రేట్ 14.40కి చేరింది. ఈ దశలో ఆర్సీబీ బౌలర్లు అద్భుతమైన క్రమశిక్షణతో బౌలింగ్ చేసి పంజాబ్ బ్యాటర్లపై తీవ్ర ఒత్తిడి పెంచారు. భారీ షాట్లు ఆడే క్రమంలో పంజాబ్ కింగ్స్ వరుసగా వికెట్లు కోల్పోయింది. దీంతో నిర్ణీత ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. ఆర్సీబీ బౌలర్ల సమష్టి కృషితో పంజాబ్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది.

**కోహ్లీకి ఆనందం... శ్రేయాస్‌కు నిరాశ!**

ఆర్సీబీ తరఫున ఆరంభం నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీకి ఈ విజయం ఎంతో ప్రత్యేకం. గతంలో మూడుసార్లు ఫైనల్ చేరినా, టైటిల్ గెలవలేకపోయి న ఆర్సీబీకి, కోహ్లీ నాయకత్వ పటిమ, అద్భుత ఆటతీరు ఈసారి ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాయి. మరోవైపు, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు ఇది మూడో ఐపీఎల్ ఫైనల్ అయినప్పటికీ, మరోసారి నిరాశే ఎదురైంది. రెండు జట్లు తమ తొలి టైటిల్ కోసం తీవ్రంగా పోరాడిన ఈ మ్యాచ్, చివరికి ఆర్సీబీకి చిరకాల స్వప్నాన్ని నెరవేర్చింది. ఈ విజయంతో ఆర్సీబీ క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

# వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా



త్రిష కృష్ణన్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అందంగా కనిపిస్తో



చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది. తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది. అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.



చాందిని తమిళరసన్ కొత్త ఫోటోలలో అందంగా కనిపిస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com